సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక
APTEL 14598 / 2015.
# రాజధాని వార్తలు
www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv
అమరావతి | ఆదివారం 31 జనవరి, 2016 సంపుటి : 1 సంచిక 18 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

# గ్రామ 'కంఠ' ఘోష

## గ్రామకంఠాలపై ప్రజల వేడుకోలు

**రాజధాని ప్రతినిధి, రాయపూడి :** రాజధాని పరిధిలోని గ్రామాల్లో ప్రస్తుతం గ్రామ కంఠాల మీదుగా తలపెట్టిన రోడ్డు నిర్మాణాలు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా జరిగిన అవగాహనా సదస్సుల్లో ప్రతి గ్రామంలో ప్రజలు అధికారులను, మంత్రులను నిలదీస్తున్నారు. రాయపూడిలో 289, 288, 292, 317 సర్వేనంబర్లు గ్రామ కంఠంలో ఉన్నాయి. ఈ సర్వే నంబర్ల గుండా రోడ్డు నిర్మాణాలు జరుగుతాయని ముసాయిదా పటంలో చూపారు. ఈ విషయం తెలిసినప్పటి నుంచి గ్రామకంఠంలో నివాసముంటున్న ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మరీ ముఖ్యంగా రాయపూడిలో ఈ నాలుగు సర్వే నంబర్లలో ఉన్న భూముల్లో పాత దళితవాడ, కొత్త దళితవాడ కాలనీలు ఉన్నాయి. ఈ కాలనీలో ఉంటున్న ప్రజలు నిత్యం రెక్కాడితే కానీ డొక్కాడని వారు అధికంగా ఉన్నారు. కొత్తగా ఎస్సీ కాలనీ ఏర్పడి దాదాపు 35 ఏళ్లు గడుస్తున్నాయి. అప్పటి నుంచి ఇక్కడ కూలి పనులు చేసుకుంటూ తాము, తమ పిల్లలు జీవనం సాగిస్తున్నామని, భూ సమీకరణ సమయంలో మంత్రులు, అధికారులు గ్రామ కంఠాల జోలికి రామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఉన్నఫలంగా తాము నివసిస్తున్న ఇళ్ల మీదుగా రోడ్డు నిర్మాణాలు చేస్తామంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలనీలో ఉంటున్న వారు తమ ఏళ్ల తరబడి కష్టార్జితంతో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. వారు ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నారు. రాజధాని రోడ్ల నిర్మాణం జరిగితే తాము కట్టుబట్టలతో రోడ్డున పడతామని, ఇప్పటికే భూ సమీకరణ సమయంలో భూములు ఇచ్చిన వారు వ్యవసాయం చేయక, తమకు కూలి పనులు లేక, ఇల్లు గడవక ఏం చేయాలో అర్థం కాక అర్ధాకలితో బతుకుతున్నామని, దయచేసి తమ గ్రామకంఠాల్లో రోడ్డు నిర్మాణాలు చేపట్టవద్దని వేడుకుంటున్నారు.



గ్రామ కంఠంలో 288,289,317 సర్వే నంబర్ల గుండా వెళ్తున్న రోడ్లు

తమకు ఇప్పటివరకు ప్రభుత్వం ప్రకటించిన నెలకు రూ. 2,500 ఫించను కూడా సరిగ్గా అందడం లేదని, ఒక నెల 2,500 ఇస్తే మరో నెల ఏదో ఒక కుంటి సాకు చూపించి జాబితాలో పేరును తొలగిస్తున్నారని వాపోతున్నారు. రూ. 2,500 అందిన వారు ఈ డబ్బుతో తాము తమ పిల్లలు ఎలా జీవనం సాగించాలని ప్రశ్నిస్తున్నారు. గ్రామ కంఠంలో రోడ్డు నిర్మాణం జరిగితే ప్రభుత్వం తమకు వేరే చోట స్థలం, ఇంటి నిర్మాణం ఇస్తారని స్థానిక నాయకులు నమ్మించి ఇక్కడి నుంచి తరలిపోయేలా చేస్తున్నారని, కానీ ఆ మాటలు నమ్మే పరిస్థితుల్లో తాము లేమని తెలిపారు. గ్రామంలో కాకుండా, గ్రామం వెలుపల రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని గ్రామస్తులు సీఆర్‌డీఏ అధికారులను వేడుకుంటున్నారు.

**ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం..**

ఈ విషయంపై వివరణ కోరగా, సీఆర్‌డీఏ అధికారి ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ పలు గ్రామాల్లో జరిగిన అవగాహన సదస్సులో ప్రజల అభిప్రాయాలు తీసుకున్నామని, ప్రజలను, రైతులను, రైతు కూలీలను వారికి అనుగుణంగానే నిర్మాణాలు చేపడతామని, ఈ మధ్య కాలంలో రోడ్డు నిర్మాణాలు లేకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి వారికి మేలు కలిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇది ముసాయిదా పటం మాత్రమేనని, గ్రామస్తులు, రైతుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత వారికి అనుగుణంగానే రాజధాని నిర్మాణం ఉంటుందని హామీ ఇచ్చారు.

2 లో

### అగమ్యగోచరంగా ఉంటుంది

ఈ కాలనీలో 35 ఏళ్ల క్రితం కాంగ్రెస్ హయాంలో నాకు ప్రభుత్వం స్థలం కేటాయించింది. నేను, నా భార్య కూలి పనులు చేసుకుని ఇద్దరు పిల్లల్ని పోషించుకుంటున్నాం. ఇక్కడ రోడ్డు నిర్మాణం చేపడితే మా పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుంది.


కంభంపాటి శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచి, రాయపూడి


రాజధాని వార్తలు పాఠక, ప్రకటన, చందాదారులకు 67వ, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

# మమ్మల్ని బతకనివ్వండి ..!

## మాస్టర్‌ప్లాన్‌పై ఐనవోలు గ్రామస్తుల ఆందోళన

**రాజధాని ప్రతినిధి, రాయపూడి :** నవ్యాంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణంలో ఐనవోలు గ్రామానికి ముప్పు ఏర్పడబోతుందని భావించిన గ్రామస్తులు ఇటీవల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశమయ్యారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ వలపర్ల జ్ఞానానందం, ఉప సర్పంచ్ పాలకాయల అర్జునరావు అధ్యక్షత వహించారు. తమ గ్రామం లోపల నుంచి ఒక్క రోడ్డు కూడా వేయడానికి వీలు లేదని, అవసరమనుకుంటే గ్రామం వెలుపల నుంచి ఎటువంటి రోడ్డైనా వేసుకుంటారోవేసుకోరో మీ ఇష్టమని వారు స్పష్టం చేశారు. గ్రామస్తులంతా ఐక్యంగా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించారు. దీనిపై గ్రామస్తుల మధ్య కొంతసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

**అవగాహనా సదస్సుపై సమీక్ష**

రాజధాని గ్రామాలలో మాస్టర్‌ప్లాన్‌పై నిర్వహించిన అవగాహనా సదస్సులలో ప్రజల నుంచి వచ్చిన స్పందనపై తుళ్ళూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అదనపు కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో 29 గ్రామాలకు చెందిన డిప్యూటి కలెక్టర్లు పాల్గన్నారు. గ్రామాల మీదగా ఎక్స్‌ప్రెస్ రహదారుల నిర్మాణాన్ని గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారని, గ్రామ కంఠాల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారని వారు తెలిపారు. దీనిపై వెంకటేష్ స్పందిస్తూ రహదారుల నిర్మాణంలో గ్రామస్తులు తమ గృహాలు కోల్పోకుండా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌డీఏ ఐటీ డైరెక్టర్ ప్రభాకర రెడ్డి, ల్యాండ్స్ డైరెక్టర్

2 లో

# 30న కాపు రిజర్వేషన్ల బహిరంగసభ

**రాజధాని ప్రతినిధి, తుని రూరల్ :** కాపుల రిజర్వేషన్లకోసం ముద్రగడ పద్మనాభం జనవరి 30న,భారీ సమావేశం నిర్వహించనున్నారని,దీనికోసం తుని మండలంలో గల రాజా డిగ్రీ కళాశాల ప్రక్కన బైపాస్‌ను ఆనుకొని సుమారు 50 ఎకరాల కొబ్బరి తోట ప్రాంగణాన్ని ఎంచుకున్నామని కాపు కమిటీ సభ్యులు తెలియచేశారు. సభను జయప్రదం చేయాలనే సంకల్పంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే లక్షలాది ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అన్ని కులాల వారితో, మతాల వారితో సైతం మేము సర్వదా కృతజ్ఞతా భావంతో మెలగటమే పరమ సంతోషంగా భావిస్తున్నామని, అయితే కాపు విద్యార్థులకు మేలు జరగాలని రిజర్వేషన్లు కోరుతున్నామన్నారు. వాసిరెడ్డి ఏసుదాసు, డి.మాణిక్యం, గోపి అచ్చుతరామయ్య, తోట శ్రీరామూర్తి, గౌత సత్యనారాయణస్వామి, గౌత సుబ్రహ్మణ్యం, పి.నాగబాబు,సకురు విష్ణుమూర్తి, బాలెం నూకరాజుల ఆధ్వర్యంలో సభా ఏర్పాట్లు చురుగ్గా చేపడుతున్నామని కమిటీ తెలియచేసింది.


సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ముద్రగడ పద్మనాభం దృశ్యం

## రాయపూడి లంక భూముల

# రైతులకు న్యాయం చేయండి

**రాజధాని, రాయపూడి :** నవ్యాంధ్ర రాజధాని అసైన్డ్ లంక భూముల రైతులకు న్యాయం చేయాలని రాయపూడికి చెందిన ది అంబేద్కర్ కో ఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీ ప్రెసిడెంట్ కంభంపాటి బాబురావు, ది లెనిన్ కో ఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీ ప్రెసిడెంట్ కంభంపాటి పెద నూకయ్య, ది హరిజన కో ఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీ ప్రెసిడెంట్ దిడ్లా ఏసోబు లు ఒక ప్రకటనలో కోరారు. రాయపూడి సొసైటీ క్రింద ఎస్సీ రైతులకు 1922వ సంవత్సరంలో అప్పటి పాలకులు 150 ఎకరాల భూమిని సాగు కోసం కేటాయించారు. అందులోని ఫలసాయాన్ని రైతులే అనుభవించేలా కేటాయించారు. ఆ తరువాత 1972లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ భూములకు డికె పట్టాలు ఇచ్చింది. దీంతో ఎస్సీ కార్పొరేషన్ ఆ భూములకు బోర్లు, విద్యుత్, మోటార్లు ఏర్పాటు చేశారు. కాగా గతంలో కృష్ణా నదికి వచ్చిన వరదల కారణంగా రాయపూడి పెదలంక భూమి కొంతమేర కొట్టుకు పోయింది. కాలక్రమంలో పూర్ణయ్య లంకలో మేటలు ఏర్పడి సాగుకు అనువైన భూమి ఏర్పడింది. ప్రస్తుతం ఆ భూమిని చదును చేసుకుని పంటలు పండిస్తున్నారు. ఈ భూమిని కూడా సర్వే చేయించాలని రైతులు కోరుతున్నారు. ఈ భూముల్ని నమ్ముకుని 150 మంది రైతులు ఉన్నారని చెప్పారు. ఒక్కొక్కరికి 55 సెంట్లు చొప్పున భూమిని కేటాయించారు. అదేవిధంగా పెద లంక భూమిని ఒక్కొకరికి 35 సెంట్లు చొప్పున నిర్ణయించారు. ఈ రెండు కలిపి ఒక్కొక్క రైతుకు 90 సెంట్లు చొప్పున భూమిని కేటాయించారు. ఈ భూములకు పట్టాదారు పాస్ పుస్తకములు మరియు టైటిల్ డీడ్స్ కొరకు ఎన్నో సంవత్సరముల నుండి సంబంధిత అధికారి చుట్టూ తిరిగినప్పటికీ ఎటువంటి ప్రయోజనం కనిపించలేదన్నారు. కాని ఇటీవల నవ్యాంధ్ర రాజధాని ఏర్పాటు కారణంగా వెంకట పాలెం, ఉండవల్లి, మందడం, ఉద్ధండరాయుని పాలెం మరియు రాయపూడి పెదలంకనందు కొన్ని భూములకు ఆన్‌లైన్‌లో అర్హత కలిగించి యున్నారు. ఇందులో రాయపూడి దళిత రైతులను మాత్రం విస్మరించి అడంగళ్‌లో చేర్చకుండా ఆన్‌లైన్‌లో అర్హత కల్పించకుండా వివక్ష చూపించారు. సీఆర్‌డీఏ వారు ఇటీవల జరిపిన ల్యాండ్ పూలింగ్‌లో భూమిని తీసుకోవడానికి తగిన ఆధారాలు లేవని అధికారులు నిరాకరించారు. ప్రస్తుతం వాటిని నిలుపుదల చేశారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.


లంకభూముల రైతులు

# నేతల సహకారం, సమిష్టి కృషితో గ్రామాభివృద్ధి

## శనివారపు పేట సర్పంచ్ కూరపాటి లూర్దమ్మ


గ్రామ సర్పంచ్ కూరపాటి లూర్దమ్మ


గ్రామ కార్యదర్శి నిట్టా రవి కిషోర్

**రాజధాని వార్తలు-ఏలూరు :** శనివారపు పేట గ్రామంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు,ప్రభుత్వ అధికారుల సహకారంతో అన్ని రకములైన చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ సర్పంచ్ కూరపాటి లూర్దమ్మ మేజర్‌న్యూస్‌కు వివరించారు.గ్రామంలో ప్రజారోగ్యం పారిశుధ్య పనులకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందన్నారు. గ్రామంలో అన్ని ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు జీవించడానికి అవసరమైన మౌళిక వసతుల కల్పనతో ఇక్కడ నివశించడానికి ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు. దీని వలన గృహనిర్మాణ రంగంలో గ్రామం విస్తరిస్తోందన్నారు.గ్రామ పరిధిలోని హైస్కూల్‌రోడ్,ఇందిరాకాలనీ, ఏనుగుల దిబ్బ, గవరవరం, కె.ఎస్.ఆర్, కాలనీ విద్యానగర్, మోనస్ట్రీ ప్రాంతాల్లో నీటిసరఫరాకు అక్కడ ఉన్న త్రాగునీటి వనరులు పూర్తిస్థాయిలో వినియోగించి గ్రామ ప్రజల అవసరాలు తీర్చడం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రస్తుతం ఉన్న 77 పబ్లిక్ కుళాయిలను అవసరం మేరకు విస్తరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా హ్యాండు పంపులు, పబ్లిక్ కుళాయిల స్థాయిని,పనితీరును కూడా మెరుగుపరుస్తానన్నారు.గ్రామంలోని ప్రస్తుతం ఉన్న 126 పక్కా డ్రెయిన్లను ప్రతిరోజు పారిశుధ్యకార్మికులచే

2 లో



గ్రామ పంచాయితీ కార్యాలయం

# ఆగస్టు 12 నుంచి కృష్ణా పుష్కరాలు

**మంత్రి మాణిక్యాల రావు**

**రాజధాని ప్రతినిధి, హైదరాబాద్ :** కృష్ణా నదికి పుష్కారాలు ఈ ఏడాది ఆగస్టు12 నుంచి 28 వరకు జరుగుతాయని దేవాదాయ శాఖ మంత్రి పైడి మాణిక్యాలరావు చెప్పారు. హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పుష్కరాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆయన విడుదల చేశారు. గోదావరి పుష్కరాలలో చోటుచేసుకున్న అవాంఛనీయ సంఘటనల లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గోదావరి పుష్కరాల కన్నా ఘనంగా కృష్ణా పుష్కరాలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. పుష్కర ఘాట్‌లను అందరికి అనువైన విధంగా తీర్చిదిద్దుతామన్నారు. మరిన్ని భద్రతా చర్యలకు ప్రాధాన్యతనిస్తామన్నారు.

# బీపీఎల్‌కు ఉచిత విద్యుత్ సౌకర్యం

**రాజధాని ప్రతినిధి, హైదరాబాద్ :** దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న నిరుపేద పేదల ఇళ్లకు దీన్‌దయాళ్ గ్రామీణ జ్యోతి యోజన పథకం ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు కేంద్రప్రభుత్వం సంకల్పించింది. ఈనెల 1 నుంచి ఈ పథకం అమలవుతుంది. బీపీఎల్ కింద తెల్లరేషన్ కార్డు కలిగి ఉంటే చాలు ఈ పథకానికి అర్హులవుతారు. రూ. 125 డిపాజిట్ చెల్లిస్తే 240 వాట్ల వరకు విద్యుత్ సదుపాయం పొందవచ్చు. అంతేకాకుండా మీటరుతోపాటు విద్యుత్ సరఫరాకు అవసరమయ్యే పరికరాలు కూడా ప్రభుత్వం ఉచితంగా మంజూరు చేస్తుంది. డిపాజిట్ చెల్లించిన రెండు రోజులకే మీటరును మంజూరు చేస్తారు. మరికొన్ని రోజులకు ఒక ఎంసీబీ బోర్డు ( మెయిన్ స్విచ్ బోర్డు) ఒక స్విచ్ కటౌట్ ఫ్యూజ్, హోల్డర్, ఒక ఎల్ఈడీ బల్బుతోపాటు 30 మీటర్ల

2 లో

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక
రాజధాని వార్తలు

# కలం

## మేథావుల గొంతునులిమి ఏదేశం బాగుపడదు

దేశంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పేదల ఆశలు కాటికెళుతున్నాయి. మైనార్టీలు, బీసీలు, దళితులు బిక్కుబిక్కు మంటూ స్వదేశంలోనే విదేశీయులమన్న భావనకు గురౌతున్నారు. కుళ్లు రాజకీయాలు అన్ని శాఖల్లోనూ వేళ్లూను కోవడమే కాకుండా సమాజానికి విషపు పళ్లు అందిస్తోంది. దాంతో భారతావనికి బంగారు భవిష్యత్ చేకూర్చే వారంతా దీపం చుట్టూ తిరిగే శలభాల్లా నేలరాలుతున్నారు. దీనికి ఉదాహరణే రోహిత్ ఆత్మహత్య. వర్సిటీ విద్యార్థుల గ్రూపుల్లో రాజకీయాలు మామూలే... అయితే అవి కులరాజకీయాలు, మతరాజకీయాలుగా మారిపోవడమే భారత్‌కు శాపంగా పరిణమిస్తున్నాయి. విద్యార్థుల గొడవలు పోలీసులు, మహా అయితే కోర్టులు వరకు పరిమితమయ్యే విషయాలను కేంద్రమంత్రులు ఒక పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తూ మిగతావారిపై అణచివేతకు పాల్పడటం అత్యంత దురదృష్టకరం. రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని బలవంతపెట్టి జూలై 30 న యాకూబ్ మెమన్‌ను తన పుట్టిన రోజునే మరణశిక్ష అమలుకు ఉత్తర్వులు వెలువరించిన హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధోరణితో దేశం మొత్తం విస్తుపోయింది. అతనిపై సరైన విచారణ జరపించాలని, ఆఘమేఘాలపై ఉరికొయ్య ఎక్కించవలసిన అవసరంలేదని, అతను జైల్లోనే ఉన్నాడని, ఎక్కడికీ పారిపోడని దేశవ్యాప్తంగా వినతులు వెల్లువెత్తినా ప్రయోజనం లేకుండా పోయింది. దానిపై అంబేద్కర్ విద్యార్థిసంఘం (ఏఎస్ఏ) నిరసన వ్యక్తం చేయడమే మహాపాపంగా,ఘోరతప్పిదంగా సెంట్రల్ యూనివర్సిటీ ఏబీవీపీ అధ్యక్షులు సుశీల్ కుమార్ ఫేస్‌బుక్‌లో అప్‌డేట్ చేయడతో గొడవ మొదలైంది. ఇది దేశంలోజరిగే పరిణామాలతో వెలువడిన అభిప్రాయాలే కాని వ్యక్తిగతంగా ఎవ్వరికీ ఎవరిపై వ్యక్తిగత కక్షలు లేవన్నది అందరికీ తెలిసిన విషయం. దీన్ని ఉపకులపతి కొద్ది పాటి కౌన్సిలింగ్‌తో యూనివర్సిటీలో ఉద్రిక్తలను తగ్గించి, సాధారణ స్థితిని పెంపొందించవచ్చు. కాని కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ, మానవ వనరుల శాఖ మంత్రి స్మృతి ఇరానీల నిర్విరామ జోక్యంతో, కులపతి ఏకపక్ష నిర్ణయంతీసుకునేలా చేసింది. వర్సిటీ కమిటీ, పోలీసులతోపాటు దేశంలో అత్యున్నత ఇంటిలిజెన్స్ శాఖ కూడా సుశీల్‌పై ఏఎస్ఏ దాడిజరపలేదని నివేదిక అందించినప్పటికీ వర్సిటీ వారిని బహిష్కృతులను చేయడం పాశవిక చర్యే...ఈ దేశంలో ఏ రాజకీయ మార్పులు జరిగినా ముందుగా సమిధలయ్యేది అణగారిన వర్గాలే అని వేరే చెప్పనక్కర్లేదు. కటిక పేదరికంలో చదువుకుంటున్న వారికి ఏడునెలలుగా హాస్టల్ సౌకర్యం, స్కాలర్‌షిప్ సౌకర్యం లేకుండా చేయడమే రోహిత్‌ను ఆత్మహత్యకు ప్రేరేపించాయని వేరే చెప్పనక్కర లేదు. రీసెర్చ్ సెట్‌లో ఏడవ ర్యాంకు తెచ్చుకున్న రోహిత్ మొదటినుంచి చదువుల్లో ముందుండే వాడు. తనెప్పుడూ ఎస్సీ రిజర్వేషన్ ఉపయోగించుకున్నది లేదు. అయితే వర్సిటీలో భావప్రకటనా స్వేచ్ఛ కుదించుకుపోయిన నేపథ్యంలో తన ప్రత్యర్థి సుశీల్ అపెండిసైటిస్ ఆపరేషన్ చేయించుకొని, ఏఎన్ఎస్ తనపై దాడి చేసినందున ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నానని కోర్టులో తప్పుడు కేసు నమోదు చేయడంతో రోహిత్ వర్గానికి స్కాలర్‌షిప్‌లు నిలిపివేశారు. తన ప్రాజెక్టును ప్రజెంట్ చేయటానికి వీలు లేకపోవడంతో ఆర్థిక, సామాజిక, రాజయకీయ పరిస్థితులతో విసిగిపోయిన రోహిత్ మనస్సు, మేథస్సు శూన్యంగా మారిన నేపథ్యంలో రోహిత్ తనకు తానే శిక్షవిధించుకున్నాడు. అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల వారు ప్రతిఏడాది సైన్సులో పరిశోధనలు చేసి వేల సంఖ్యలో నూతన ఆవిష్కరణలు రూపొందించి, పేటెంట్ హక్కులకోసం పరుగులు పెడుతుంటే అతికొద్దిమంది మాత్రమే మనదేశం నుంచి పేటెంట్‌కు అభ్యర్థిస్తున్నారు. ఉన్న కొద్దిమందిని కూడా బలిచేసుకుంటే ఈ దేశ భవిష్యత్ అంధకారమేనని చెప్పక తప్పదు. తనకొడుకును ఉన్నతిలో చూడాలని, త్వరలో దారిద్ర్యంనుంచి బయటపడాలని పాతికేళ్లుగా రోహిత్ తల్లి పడిన, కష్టం, కృషి అతని మృతితో బూడిదలో పోసిన పన్నీరుగా చేశాయి. జన్మకు సరిపడా గర్భశోకాన్ని మిగిల్చాయి. కులమతాలను ద్వేషించి, తరిమికొట్టాల్సిన ప్రాంగణం దానికి విరుద్ధంగా ప్రవర్తించడం దేశాన్ని అత్యంత కలవరపరుస్తున్న విషయం. ఇకపై నా పిల్లలను చదివించను, కూలీనాలీ చేసుకుంటూ బతుకుతామన్న రోహిత్ తల్లి రాధిక చేసిన వ్యాఖ్య ...21 శతాబ్ధంలో ఎంతో అభివృద్ధి చెందామనుకుంటున్న మేథావులకు, రాజకీయనాయకులకు, సభ్య సమాజానికే కాదు ప్రపంచానికే చెంపపెట్టని గుర్తించాలి. యుద్ధప్రాతిపదికన అసహనంలేని సమాజానికి బాటలు పరవాలి. మేథావుల గొంతుకోసి ఏదేశం బాగుపడదని చాటిచెప్పాలి.కార్లసాగన్ లా సైన్సు రచయితను కావాలనుకున్న రోహిత్ కలలను కల్లలు చేసిన ఈ సమాజాన్ని అత్యవసరంగా బాగుచేయాలి. లేదంటే దేశం అధోగతి పాలవ్వడమే కాకుండా ప్రపంచ దేశాల్లో తల ఎత్తుకు తిరిగే పరిస్థితి ఉండదు. భావిపౌరుల భవిష్యత్‌కు భరోసా నిచ్చే చర్యలు చేపట్టాలి. మరీ ముఖ్యంగా విద్యాలయాల్లో కుల,మతరాజకీయాలను దూరంగా ఉంచాలి. కులపతులు కులాలకు కొమ్ములు కాసే వారిని కాకుండా కులరహిత సమాజానికి బాటలు వేసే వారినే నియమించాలి. ఇకపై ఏ రోహిత్ గొంతు మూగవోకుండా విద్యార్థిలోకం ఏకం కావాలి.

# తుర్లపాటీయం

గ్రామ స్వరాజ్యం కోసం ఎంతగానో కృషి చేసిన ఆయన ఆ మహానీయుని జన్మదినమైన ఆగష్టు 23వ తేదీనాడు "గ్రామ స్వరాజ్య దినోత్సవంగా" రాష్ట్ర మంతటా పాటించాలని 1981లోఆనాటి ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్యకు లేఖ రాయగా, ఆయన వెంటనే అంగీకరించి జి.ఓ విడుదల చేశారు. అంతేకాదు ఆ ఏడాది ఆగష్టు 23వ తేదీన ఆంధ్రకేసరి ప్రకాశం గారితో సన్నిహితంగా పనిచేసి, అప్పటికి సజీవులై వున్న ప్రముఖులను రాష్ట్ర ప్రభుత్వం సన్మానిస్తూ నన్ను కూడా సన్మానించింది. అది రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యాన మొదటి గ్రామ స్వరాజ్య దినోత్సవం. ఆ తరువాత గ్రామ స్వరాజ్య దినోత్సవాలను ఎక్కడా జరిపినట్టు కనిపించదు. మనవారు ఆరంభ శూరులు కదా! ఒక్క ఉత్తరం రాస్తే ఆనాటి ముఖ్యమంత్రి నా సూచనను గౌరవించి, దానిలోని ప్రాధాన్యాన్ని గుర్తించి వెంటనే జీ.ఓ. జారీ చేయించారు. పరిపాలకులు అలా ఉండాలి!

బిల్ క్లింటన్ ప్రతిస్పందన

కొన్ని ముఖ్య విషయాలపై వెంటనే ప్రతిస్పందించి, చర్య తీసుకొనడంలో మన పరిపాలకులు చాలా వెనుకబడి వున్నారని చెప్పక తప్పదు. అప్పటిలో ప్రధాని నెహ్రూ, ఇందిరాగాంధి, రాజీవ్ గాంధి, మొరార్జీ దేశాయ్, చరణ్‌సింగ్, డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతులు ఒక్క ఉత్తరం రాస్తే చాలు,వెంటనే స్పందించి, చర్య తీసుకునేవారు. ఇప్పుడు ఆ 'లేఖా సంస్కృతి" క్రమేణా సన్న గిల్లుతున్నది. నేను రాసిన లేఖలకు అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, బ్రిటిష్ ప్రధాని టోని బ్లెయిర్, ప్రిన్స్ ఆఫ్ వేల్స్ చార్లెస్, మన రాష్ట్ర పతులు, శ్రీలంక అధ్యక్షుడు రాజ పక్ష మొదలైన వారందరు వెంటనే ప్రతిస్పందించేవారు. గుజరాత్‌లో భూ కంపం వచ్చినప్పుడు విపరీతమైన జన నష్టం సంభవించింది. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ గుజరాత్ వచ్చి, బూకంప బాధితులను పరామర్శించి, వారికి వస్తు సహాయం చేశారు.

నేను ఆయనకు గుజరాత్ భూకంప బాధితుల తరపున ధన్యవాదాలు చెబుతూ, వారికి ఇంకా సహాయం చేయాలనిఅభ్యర్థిస్తూ లేఖ రాయగా, ఆయన వెంటనే స్పందిస్తూ, తాను త్వరలో తిరిగి గుజరాత్‌ను సందర్శించి బాధితులకు మరింత సహాయం చేయగలనని సమాధానమిచ్చారు. ఇలాంటివి చూసి, ఇప్పటి మన పరిపాలకులు ఎంతో నేర్చుకోవలసి వుంది. బాధ్యతగల ఒక సామాన్య పౌరుడు లేఖ రాసినా, వెంటనే ప్రతిస్పందించడం ఉత్తమ పరిపాలకుని సంస్కృతి!

జలంగం వెంగళరావు ముఖ్యమంత్రిత్వం

1972లో "జై ఆంధ్ర" ఉద్యమం ఉవ్వెత్తున లేచింది. ముల్కీ నిబంధనలను అమలు పరచవలసిందేనని సుప్రీ కోర్టు తీర్పు యిచ్చింది. అంటే, తెలంగాణాలో జన్మించిన వారికి, లేదా ఒక నిర్ణీత కాలంపాటు అక్కడ నివసించిన వారు మాత్రమే ఆ ప్రాంతంలో ఉద్యోగాలకు అర్హులని దీని తాత్పర్యం. ఇది ఆంధ్ర ప్రాంతీయులకు చాలా ఆందోళన కలిగించింది.

దీనికి తోడు అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు "ఇదే ముల్కీ నిబంధనలపై తుది తీర్పు" అని వ్యాఖ్యానించడం అగ్నిపై ఆజ్యం పోసినట్టయింది. ఇందుకు నిరసనగా ఆంధ్ర ప్రాంతంలోని మంత్రులు, శాసన సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఆంధ్ర ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రం చేయాలన్న "జై ఆంధ్ర" ఉద్యమం తీవ్ర రూపం ధరించింది. ప్రభుత్వ కార్యాలయాలు మూత పడ్డాయి. ఎక్కడ చూచినా, "జై ఆంధ్ర" నినాదాలు ప్రతిధ్వనిస్తున్నాయి. శాంతి భద్రతలు విఫలమైనాయి. దాదాపు ఆంధ్రా ప్రాంతంలోని అనేక పట్టణాలలో కర్ఫ్యూ విధించారు. 1973 జనవరిలో పి.వి. నరసింహారావు మంత్రి వర్గాన్ని కేంద్రం రద్దు చేసి, రాష్ట్రపతి పాలన విధించింది. అసెంబ్లీని రద్దు చేయకుండా "సుప్త చేతనావస్థలో" వుంచారు. అంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు అసెంబ్లీని "నిద్ర" మేల్కల్పవచ్చు.

కాని,జై ఆంధ్ర ఉద్యమం మాత్రం ఎంత కాలం ఉంటుంది. ఉద్యమం చప్పబడ్డం ప్రారంభించగానే మంత్రి వర్గ పునరుద్ధరణ ఆలోచనలు ప్రారంభమైనాయి. ముఖ్యమంత్రి ఎవరు? తిరిగి పి.వి. నరసింహారావునే ప్రతిష్టిస్తే, ఆంధ్ర ప్రాంతీయులు అంగీకరించరు, ఆధ్ర ప్రాంతీయులనే నియమిస్తే తెలంగాణా వారు ఒప్పుకోరు.

ముఖ్యమంత్రిత్వానికి ఐదారు పేర్లు నలగడం ప్రారంభించాయి. ముఖ్యమంత్రి కావడానికి ఆయా అభ్యర్థులకు అనుకూల, ప్రతికూల అంశాలున్నాయి..

నేను ఇదంతా చూచి,ప్రధాని ఇందిరా గాంధికి సుదీర్ఘమైన లేఖ రాశాను. ముఖ్య మంత్రిత్వాన్ని కోతున్నట్లుగా పత్రికలలో పేర్లు వినవస్తున్న వారిని గురించి, వారి అనుకూల, ప్రతికూల అంవాలను వివరిస్తూ, చివరికి రెండు ప్రాంతాలకు ఆమోద యోగ్యుడు శ్రీ జలంగం వెంగళరావు అని తేల్చాను!

ఎందువల్లనంటే, ఆయన ఆంధ్రప్రాంతంలో జన్మించి, తెలంగాణా ప్రాంతంలో స్థిరపడి, అక్కడి వారి చేత 'మా వాడే' అనిపించుకుంటున్నాడు. పైగా, తెలంగాణాలోని ఖమ్మం జిల్లా పరిషత్తు చైర్మన్‌గా ఎన్నికై, ఆప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. తెలంగాణా నుంచే రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నిక అవుతున్నారు. కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గంలో హోం మంత్రిగా తీవ్రవాదులను అణచి వేసి, రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పారు. ఆయన ముఖ్యమంత్రిత్వానికి ఉబయ ప్రాంతాల వారు అంగీకరిస్తారని స్పష్టీకరించాను.

నా లేఖను ప్రధాని ఇందిరా గాంధి చూచి ఊరుకోలేదు. అప్పటిలో రాష్ట్రపతి పరిపాలన అమలులో ఉంది కాబట్టి, నా లేఖను అప్పటి గవర్నర్ సలహదారు శ్రీ హెచ్.సి. సరీన్‌కు పంపి, ఆ లేఖలో పేర్కొన్న రాజకీయ నాయకులను గురించి మరింఒత వివరంగా నా అభిప్రాయాలను తెలుసు ఆయనను ప్రధాని ఆదేశించారు.



లేఖ తనకు చేరిన వెంటనే శ్రీ సరీన్ నాకు కబురంపారు. నేను హుటాహుటిని వెళ్ళి, హైదరాబాద్‌లో రాజ్‌భవన్‌లో ఉన్న గవర్నర్ సలహాదారును కలుసుకున్నాను. గవర్నర్‌కు సలహాదారుగా సరీన్ హైదరాబాద్ వస్తూ తనకు కార్యదర్శిగా ఆకాశవాణి డిప్యూటి డైరెక్టర్-జనరల్‌గా ఉన్న శ్రీ అమృతలాల్ మెహతాను తీసుకువచ్చారు.

నేను వెళ్ళగానే శ్రీ సరీన్ నన్ను సాదరంగా రాజ్ భవన్‌లోని పచ్చిక బయలులోకి తీసుకు వెళ్ళి అక్కడ కూర్చోపెట్టారు. అది 1973 ఏప్రిల్‌లోని ఒక సాయం సమయం. అక్కడ శ్రీ నరీన్, నేను, శ్రీమెహతా మాత్రమే ఉన్నాము. నాతోవచ్చిన నా శ్రీమతి కృష్ణ కుమారిని రాజభవన్ వరండాలోనే కూర్చోపెట్టారు.

శ్రీ సరీన్ నా లేఖ చేతపుచ్చుకుని, దానిలో నేను పేర్కొన్న అంశాలన్నింటిపై నన్ను గుచ్చిగుచ్చి అడుగుతుండగా, శ్రీ మెహతా నా జవాబులను రాసుకుంటున్నారు. చివరికి శ్రీ వెంగళరావు వంతు వచ్చింది.

## నేతల సహకారం, సమిష్టి కృషితో గ్రామాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

శుభ్రపరిచి గ్రామంలో అపరిశుభ్రవాతావరణం లేకుండా చేయడానికి గ్రామ కార్యదర్శితో పర్యటించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో 238 కచ్చా డ్రెయిన్‌లు ఉన్నాయని వాటిని కూడా పక్కా డ్రెయిన్‌లుగా నిర్మించడానికఎమ్మెల్యే,ఎంపి, జెడ్పీ,నిధులి నిధుల సమీకరణకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. గ్రామంలో ప్రస్తుతం ఉన్న 94 మట్టిరోడ్లను,86 గ్రావెల్ రోడ్లను మెటల్‌రోడ్లుగానూ,సిమెంట్‌రోడ్లుగానూ నిర్మించి రహదారుల అబివృద్ధికి కృషి చేస్తానన్నారు.గ్రామ అభివృద్ధికి నియోజక వర్గ శాసనసభ్యులు బడేటి బుజ్జి,పార్లమెంట్ సభ్యులు మాగంటిబాబు,జెడ్పీ,ఎంపిపీ,ల పూర్తి సహకారంతో గ్రామాన్ని తీర్చి దిద్దడమే తన ధ్యేయమన్నారు. గ్రామంలో సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తినిస్తున్నాయన్నారు.గ్రామంలో లబ్దిదారులకు వృద్ధాప్య, వితంతు, వికలాంగ, అభయాహస్తం,చేనేత వంటి పథకాల క్రింద 843 వృద్ధాప్య పెన్షన్‌లు లబ్దిదారులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.జన్మభూమి, జనచైతన్య యాత్రల్లో గ్రామ ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తుల పరిశీలన పూర్తవుతొందని ప్రభుత్వం అనుమతి నిచ్చిన వెంటనే అర్హులైన వారికి త్వరలోనే వాటిని కూడా అందించడం జరుగుతుందన్నారు. గ్రామానికి 2013-14లో 747 గృహలు మంజూరయ్యాయని వీటిలో 547 గృహాలనిర్మాణం పూర్తయ్యాయన్నారు.మిగిలిన గృహాలు నిర్మాణ దశలోఉన్నాయన్నారు.గ్రామంలో అంగన్ వాడీ,పౌరసరఫరాలు,ఆరోగ్యశ్రీ, పధాకాలు సక్రమంగా అమలౌతున్నాయన్నారు. గ్రామాభివృద్ధి విషయంలో గ్రామ పంచాయితీ పాలక వర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి ఎస్.రవికిషోర్‌లు ప్రత్యేక పర్యవేక్షణలో అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ వివరించారు.

## బీపీఎల్‌కు ఉచిత విద్యుత్ సౌకర్యం

(మొదటి పేజీ తరువాయి)

సర్వీసు తీగను కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుంది. మీటరును ట్రాన్స్‌కో అధికారులు వెంటనే ఇవ్వనుండగా, మిగతాపరికరాలను కాంట్రాక్టు ద్వారా అందచేస్తారు. ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ ధ్రువీకరణ పత్రం ఇస్తే 50 మూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందుతుంది. ఇంతకు ముందే ఈ పథకం ఎస్సీలకు అమలులో ఉన్నా దీనదయాళ్ గ్రామీణ జ్యోతి యోజన పథకంలో కూడా ఈ సదుపాయం కల్పించారు.

**దరఖాస్తు ఎలా చేసుకోవాలి**

కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు పరిచిన ఈ పథకం కింద విద్యుత& సరఫరా పొందడానికి సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌కో సహాయ సంచాలకుడిని కలసి దరఖాస్తు పొందాలి. రేషన్‌కార్డు ఆధార్ కార్డు నకళ్లతో పాటు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు జతపరచి కాల్ సెంటర్లఓ రూ. 125 చెల్లించి దరఖాస్తును రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఎస్సీ, ఎస్టీలు కుల ధ్రువీకరన పత్రాన్ని జతపరచాలి.

## మమ్మల్ని బతకనివ్వండి ..!

(మొదటి పేజీ తరువాయి)

బీఎల్ చెన్న కేశవరావు పాల్గొన్నారు.

మంత్రి పుల్లారావును ప్రతిఘటించిన రైతులు

తుళ్ళూరులోని సీఆర్‌డీఏ కార్యాలయానికి వచ్చిన మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఎదుట తుళ్ళూరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వాగ్వివాదానికి దిగారు. రాజధాని నిర్మాణానికి రైతులు తమను చూసే భూమిని ఇచ్చారని, మిమ్మల్ని చూసి ఇవ్వలేదని అన్నారు. భూ సేకరణ సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో అధికారులు వివక్ష ప్రదర్శిస్తున్నారని వాదులాటకు దిగారు.

కాగా రాజధాని నిర్మాణంలో ఏ ఒక్కరికీ అన్యాం జరగనీయబోమని మంత్రి రాజధాని గ్రామాల ప్రజలకు హామీ ఇచ్చారు.

## జర్నలిస్టు న్యాయపోరాటం-దిగివచ్చిన యాజమాన్యం

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** జర్నలిస్టు ఎస్‌కె షఫీపుల్లా యాజమాన్యం నుంచి వేతనం పొందడంలో ఎట్టకేలకు విజయం సాధించారు. అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అంజిరెడ్డి వేతనానికి సంబంధించిన చెక్కును షఫీపుల్లాకు అందచేశారు. జర్నలిస్టు షఫీపుల్లా గతంలో ఆంధ్రప్రభ దినపత్రికలో విలేకరిగా పనిచేశారు. విధుల్లో చేరే ముందు కుదుర్చుకున్న ఒప్పందం మేరకు యాజమాన్యం వేతనాన్ని చెల్లించలేదు. గట్టిగా అడిగిన షఫీపుల్లాను విధుల నుంచి తొలగించింది. దీంతో ఆయన లేబర్ కోర్టును ఆశ్రయించారు. దాదాపు రెండు సంవత్సరాల న్యాయపోరాటం తరువాత యాజమాన్యం ఆయనకు బకాయి ఉన్న వేతనాన్ని చెల్లించింది. ఆ వేతనానికి సంబంధించిన రూ.62,663ల విలువైనడిమాండ్ డ్రాఫ్ట్‌ను షఫీపుల్లాకు లేబర్ కమిషనర్ అంజిరెడ్డి ఇటీవల అందించారు. ఈ సందర్భంగా షఫీపుల్లా మాట్లాడుతూ తాను జరిపిన న్యాయపోరాటంలో సహకరించిన ఐజేయు ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు, ఏపీయూడబ్ల్యూజె అర్బన్ కార్యదర్శి దారం వెంకటేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

లైను గోపాలపురం ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు

67వ గణతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు



వడ్లమూడి సోమరాజు
సర్పంచ్

కేతా వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్
కొత్తపల్లి సర్థార్ వల్లభాయ్ పటేల్ 1 వ వార్డు సభ్యులు
గాన్నూరు సిరోజ 2వ వార్డు
మట్టా శ్రీనివాస్ 3వ వార్డు
దండుబోయిన వరలక్ష్మి 4వ, వార్డు
కాళ్ల నాగేశ్వరరావు 5 వ, వార్డు
కొత్తపల్లి సునీత 6వ,వార్డు
కొడారి వెంకాయమ్మ 8వ, వార్డు
చింతపల్లి జగదీశ్వరరావు 9వ, వార్డు
పెచ్చెట్టి నాగమణి 10వ,వార్డు
పంచాయతీ కార్యదర్శి కేవీఎల్ తనూజ

### నిర్మల్ గ్రామంగా

## లైను గోపాలపురాన్ని ఎంపిక చేయాలి

**రాజధాని ప్రతినిధి, ద్వారకా తిరుమల :** ద్వారకా తిరుమల మండలంలోని లైను గోపాలపురం నిర్మల గ్రామం పురస్కారానికి అర్హత సాధించిందని గ్రామస్తులు తెలిపారు. స్వచ్ఛభారత్ ను అమలు చేసి నిర్మల గ్రామంగా తీర్చిదిద్దామని, రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేశామని సర్పంచ్ వడ్లమూడి. సోమరాజు తెలిపారు. అందరికీ పక్కా ఇళ్లు మంజూరు చేశామని, తాగునీటి సమస్యను పరిష్కరించామని సోమరాజు తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యకర్తలు తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్నారని ఆయన తెలిపారు. కేంద్రం నిర్మల్ గ్రామంగా లైను గోపాలపురాన్ని ఎంపిక చేసి మరిన్ని సౌకర్యాలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సమస్యలపై స్పందించండి!

మీరు రాజధాని ప్రాంత వాసులా?

కొత్త రాజధాని 'అమరావతి'లో అనేక సమస్యలు మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాయా?

వాటికి తగిన పరిష్కారం మీకు లభించడం లేదా? అయితే మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారాన్ని అందించడానికి సిద్ధమైంది

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక
రాజధాని వార్తలు

దీనికి మీరు చేయవలసింది

మీరు ఎదుర్కొంటున్న సమస్యను సంక్షిప్తంగా ఒక కాగితంపై రాయండి
దానికి ఎలాంటి పరిష్కారం కోరుకుంటున్నారో
వివరించండి, దానిని మాకు అందించండి
పత్రికలో ప్రచురిస్తాం.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం!
మీ ఫొటో, చిరునామా, సెల్ నెంబరు ఇవ్వండి ..మర్చిపోకండి సుమా!
వెంటనే స్పందించండి : వివరాలకు

రాజధాని వార్తలు
6-45/1, రాయపూడి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్ : 522237
ఫోన్ నెం. 9440662699
info@rajadhanivartalu.com

# గ్రామ 'కంఠ' ఘోష

### మా ఇళ్ల జోలికి రావొద్దు



నాకు ఇద్దరు సంతానం. మేము భార్యాభర్తలం నిత్యం కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాం. ప్రభుత్వం మా మీద కక్ష సాధిస్తున్నప్పుడు రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నారు. దయచేసి మా ఇళ్ల జోలికి రావద్దు మహాప్రభో.

**నండూరి సాంబశివరావు, వ్యవసాయకూలి, రాయపూడి.**

### కనికరం చూపాలి



ఇక్కడ ఇప్పటికే వ్యవసాయ పనులు లేక ఇల్లు జరగడం లేదు. నాకు వ్యవసాయ పనులు తప్ప మరే పనులు చేతకావు. కడుపు నిండా తిండి లేకపోయినా పర్వాలేదు కానీ ఉంటున్న గూడును తరలిస్తే తామెలా బతకాలి. చంద్రబాబు సర్కారు నా మీద కనికరం చూపాలి.

**కంభంపాటి దయ, వ్యవసాయ కూలి, రాయపూడి.**

### నిదుర లేని రాత్రులు గడుపుతున్నాం



గ్రామంలో ఇటీవల జరిగిన అవగాహనా సదస్సులు అధికారులు, గ్రామ కంఠంలో రోడ్డు నిర్మాణాలు జరగవని అంటున్నారు. కానీ ముసాయిదా పటంలో రోడ్డు నిర్మాణాలు ఉన్నాయి. అవగాహన సదస్సు జరిగిన నాటి నుంచి నిదుర లేని రాత్రులు గడుపుతున్నాం. కడుపు నిండా అన్నం కూడా తినలేకపోతున్నాం. చంద్రబాబు సారూ..దళితుల మీద దయ చూపవా.

**తురకా రమేష్, వ్యవసాయ కూలి, రాయపూడి**

# సీఆర్‌డీఏ సభలో ఉండవల్లి రైతుల ఆందోళన

## రైతులకు కమిషనర్ క్షమాపణ

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి బృహత్ ప్రణాళిక ముసాయిదాపై తాడేపల్లి మండలం ఉండవల్లిలో మంగళవారం సీఆర్‌డీఏ నిర్వహించిన అవగాహన కార్యక్రమం రసాభాసగా మారింది. ఈ గ్రామంలో మెజారిటీ రైతులు రాజధాని భూ సమీకరణలో భూములు ఇవ్వలేదు. కానీ మిగతా గ్రామాల మాదిరిగానే ఉండవల్లిలోనూ రైతులకు సీఆర్‌డీఏ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసింది. దీనికి సీఆర్‌డీఏ కమిషనరు ఎన్.శ్రీకాంత్ స్వయంగా హాజరై రైతుల సందేహాల్ని నివృత్తి చేసేందుకు ప్రయత్నించారు. సుమారు 150 మంది రైతులు సభకు వచ్చారు. రైతులు తమ వాదనలు వినిపించే క్రమంలో ఒక్కసారిగా వేదిక వద్దకు దూసుకురావడంతో పోలీసులు అడ్డు తగిలారు. పోలీసులు వారితో దురుసుగా ప్రవర్తించడంతో ఆగ్రహం చెందిన రైతులు ఆందోళనకు దిగారు. వేదిక వద్ద బైఠాయించారు. దీంతో కమిషనర్ కల్పించుకుని పోలీసులు తరపున క్షమాపణ చెప్పారు. దీంతో వారు శాంతించారు. గ్రామంలో 80 శాతం ప్రజలు భూములు ఇవ్వనప్పుడు ఇక్కడ అవగాహన కార్యక్రమం ఎందుకు ఏర్పాటు చేశారని రైతులు నిలదీశారు. భూ సమీకరణ ప్రక్రియ నుంచి తమ గ్రామాన్ని మినహాయించాలని డిమాండ్ చేశారు. బృహత్ ప్రణాళికలో తమ గ్రామం మధ్యలోంచి రహదారులు ప్రతిపాదించారని, దీని వల్ల తమ స్థలాలు, ఇళ్లు కోల్పోతామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బృహత్ ప్రణాళిక ముసాయిదా మాత్రమేనని, అందులో అవసరమైన మార్పులు చేయవచ్చని, మార్పులు తర్వాత తుది ప్రణాళిక ప్రకటిస్తామని శ్రీకాంత్ తెలిపారు. మంగళగిరి మండలంలోని బేతపూడి, నవులూరుల్లో కూడా సీఆర్‌డీఏ మంగళవారం సమావేశాలు ఏర్పాటు చేసింది.

# చిలకలూరిపేట అభివృద్ధికి రూ.50 కోట్లు

మంత్రి రావెల కిషోర్ బాబు

**రాజధాని ప్రతినిధి, గుంటూరు :** గుంటూరు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు రూ.50 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర సాంఘీక,గిరిజన సంక్షేమ శాఖల మంత్రి రావెల కిషోర్ బాబు తెలిపారు. ఇటీవల చిలకలూరిపేటలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రమైన యడ్లపాడులో రూ.21 కోట్లతో ఆదర్శ గురుకుల పాఠశాలను నిర్మించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోనే ఆదర్శ గురుకుల పాఠశాల నిర్మాణానికి అత్యధిక మొత్తం యడ్లపాడులో నిర్మించనున్న పాఠశాలకు కేటాయించినట్లు చెప్పారు. ఈ పాఠశాలలో వేయి మంది విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించనున్నామని, అలాగే కంప్యూటర్ తదితర సాంకేతిక విద్యను కూడా ఈ పాఠశాలలో అందించనున్నట్లు చెప్పారు. అలాగే ఎస్.పి. ఉప ప్రణాళిక కింద మరో రూ.22 కోట్లను నియోజకవర్గంలోని కాలనీలలో రహదారుల అభివృద్ధికి వెచ్చించనున్నట్లు తెలిపారు. మిగిలిన మొత్తంతో యితర అభివృద్ధి కార్యక్రమాలకువెచ్చిస్తామని, త్వరలో వాటికి శంకుస్థాన చేయవలసి ఉందని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నూతన రాజధాని నిర్మాణం కోసం రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దాదాపు 33 వేల ఎకరాల భూమిని ప్రభు8త్వానికి అందించడం దేశంలోనే ఒక రికార్డు అని అన్నారు. నరసరావు పేట పార్లమెంటు సభ్యులు రాయపాటి సాంబశివరావు మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో సెంట్రల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే మాచర్లఓల కూడా ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు.

# గ్రామాల్లో మంజునాథ కమిషన్ పర్యటన

రాజధాని **ప్రతినిధి, రాజమహేంద్రవరం :** కాపులను బీసీల్లో చేర్చే విషయమై అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన జస్టిస్ మంజునాథ కమిషన్ ఈ నెల 20 నుంచి గ్రామాల్లో పర్యటిస్తోందని కాపు రిజర్వేషన్ చైర్మన్ చలమలశెట్టి రామానుజయ తెలిపారు. కమిటీ తొమ్మిది నెలల్లో పూర్తిస్థాయి నివేదికను ప్రభుత్వానికి అందజేయనుందని చెప్పారు. ఆ తరువాత కాపులను బీసీల్లో చేర్చడం ఖాయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బలిజ, ఒంటరి, కాపు, తెలగ తదితర కాపు సామాజిక వర్గాలను బీసీ జాబితాలో చేర్చుతారన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం, విశాఖపట్నాలలో ఆయన మంగళవారం విలేకరుల సమావేశాలు నిర్వహించారు.

### కల్తీ మద్యం కేసులో కాంగ్రెస్

# ముద్దాయిల పక్షమా ? బాధితుల పక్షమా ?

వర్ల రామయ్య



**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** విజయవాడ కల్తీ మద్యం కేసులో ఐదుగురు దుర్మరణం చెంది, పలువురు అంగవైకల్యం పొంది, మరికొంత మంది మతి స్థితిమతం కోల్పోయి మానసిక అంగ వైకల్యంతో బాధలు పడుతుంటే ఈ దుర్మార్గానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు మల్లాది విష్ణును రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వెనుకేసుకు రావడం ఆ పార్టీ దిగజారుడు తనానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య విమర్శించారు. ఇటీవల విజయవాడలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జైలులో ఉన్న మల్లాది విష్ణును పరామర్శించి వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అందరూ చనిపోయిన ఐదుగురు కుటుంబాలను కాని, అంగవైకల్యంతో బాధపడుతున్న అభాగ్యులను కాని పరామర్శించక పోవడం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. గాంధీ వారసులమని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ నేడు బ్రాందీకి బానిసగా మారిందన్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన బొత్స సత్యన్నారాయణ "లిక్కర్ కింగ్"గా పేరు పొందింది నిజం కాదా? అని ప్రశ్నించారు. మల్లాది విష్ణు తనకు జన్మనిచ్చిన వృద్ధురాలైన తన తల్లి పేరిట మత్తు పానీయాలు సరఫరా చేసే పానశాలను నిర్వహించడం కాంగ్రెస్ పార్టీ సంస్కృతా? ఇది గాంధేయ వాదమా? ఇదేనా 125 సంవత్సరాల ఘన చరిత్ర కలిగి స్వాతంత్ర్య పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ లక్షణం? కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి సమాధానం చెప్పాలని ప్రశ్నిస్తున్నా, పోనీ, వైఎస్ఆర్ పార్టీకి చెందిన కోన రఘుపతి సమాధానం చెబుతారా, సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. రఘువీరా, మీది అసలు సిసలైన కాంగ్రెస్ కాదు అని వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్య సమరం కోసం పోరాడిన భారత జాతీయ కాంగ్రెస్ మీది కాదని అన్నారు. అవినీతి కూపంలో కూరుకపోయిన అసత్య కాంగ్రెస్ అని అన్నారు.

# రాయపూడిలో ఎఐఎంఐఎం నాయకుల ముఖాముఖి

**రాయపూడి :** రాజధానిలోని రాయపూడిని గత సోమవారం ఆలిండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమిన్ (ఏఐఎంఐఎం) నాయకులు సందర్శించారు. పార్టీ విస్తరణలో భాగంగా గ్రామంలోని పంజా సెంటర్‌లో యువకులు, ఔత్సాహికులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిం చారు. ఏఐఎంఐఎం గుంటూరు జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాదిర్ బాషా, ప్రధాన కార్యదర్శి షేక్ షంషేర్, కార్యకర్తలు మాట్లాడారు. గ్రామం లోని సమాచారాన్ని సేకరించారు.

సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు రూపొందిస్తామని వారు తెలిపారు. ఏఐఎంఐఎం ఎల్లప్పుడూ ప్రజాసంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అన్ని వర్గాల పార్టీగా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి తన వంతు సహకరిస్తుందని వారు చెప్పారు. గ్రామ నాయకులు షేక్ ఇస్మాయిల్, షేక్ నాగుల్‌మీరా, షేక్ జాని బాషా, షేక్ నాగుల్ షరీఫ్, షేక్ యాసిన్, షేక్ ఖాజామొహియుద్దిన్‌లు నాయకులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. పెద్ద సంఖ్యలో యువకులు పాల్గన్నారు.



# పాక్ విశ్వవిద్యాలయంలో ఉగ్ర వాదుల దాడి

### 40 మంది మృతి : 50 మందికి గాయాలు

**పెషావర్ :** సాయుధులైన తాలిబన్ ఆత్మాహుతి దళ సభ్యులు పాకిస్తాన్‌లోని ప్రతిష్ఠాత్మకమైన విశ్వ విద్యాలయంపై విధ్వంసకరమైన ఆయుధాలతో దాడికి పాల్పడ్డారు. విద్యార్థులు, బోధనా సిబ్బందిపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. కనీసం 40 మంది ఈ దాడుల్లో మరణించారు. దాదాపు 50 మందిని తీవ్రంగా గాయపరిచారు. దాదాపు 60 నుంచి 70 మంది విద్యార్థులను పాయింట్ బ్లాంక్‌లో కాల్చి చంపారని పాకిస్తాన్ మీడియా పేర్కొంది. పెషావర్‌కు 50 కిలోమీటర్ల దూరంలోఉన్న చర్‌సద్దాలోని బచాఖాన్ విశ్వ విద్యాలయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. తరగతి గదులు, వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులు,టీచర్లపై ఉగ్రవాదులు తీవ్ర స్థాయిలోకాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. బచాఖాన్ వర్ధంతిని పురస్కరించుకొని విశ్వ విద్యాలయం ప్రాంగణంలో కవి సమ్మేళనం జరుగుతుండగా లోపలి నుంచి పెద్ద ఎత్తున పేలుళ్ళు, తుపాకీ కాల్పులు వినిపించాయని చుట్టుపక్కల ఉన్న సామాన్య ప్రజలు వెల్లడించారు. విశ్వవిద్యాలయంపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో ఒక ప్రొఫెసర్ కూడా మరణించారు.

### 27 నుంచి బైబిల్ మిషన్ మహాసభలు

**రాజధాని ప్రతినిధి, ఏఎన్‌యు :** ఈ నెల 27, 28, 29న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా జరగనున్న బైబిల్ మిషన్ మహాసభలకు ఏర్పాటు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇక్కడికి వచ్చే వేలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. పార్కింగ్, భోజన వసతి, మంచినీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారు. భక్తులు వేలాదిగా పాల్గని ప్రార్థనలను జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.




బైబిల్ మిషన్ మహాసభలకు జరుగుతున్నఏర్పాట్లు

### కార్మికుల పిల్లలకు

# స్కాలర్‌షిప్పులు

రైలుపేట (గుంటూరు) ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ మండలి ఆసంస్థ సంక్షేమ నిధి చట్టం అమలులో భాగంగా విద్యనభ్యసిస్తున్న కార్మికుల పిల్లలకు ఉపకారవేతనాలను అందిస్తున్నట్లు కార్మికశాఖ సంయుక్త కమిషనర్ కెయల్లారావు ఒక ప్రకటనలో తెలిపారు. పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థులకు రూ. 5 వేలు ఉపకార వేతనం అందచేస్తామన్నారు. ఇంజినీరింగ్, మెడిసిన&, లా, బిఎస్సీ, అగ్రికల్చర్, బీఎస్సీ వెటర్నరీ, బీఎస్సీ నర్సింగ్, హార్టీకల్చర్, బీసీఏ, ఎంసీఏ, బీఫార్మసీ, ఎంఫార్మసీ, ఎంబీఏ, డిప్లొమా, ఇన్ మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్స్ పీజీ డిప్లమోఇన్ మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు రూ. 10 వేలు స్కాలర్‌షిప్పులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. దరఖాస్తులు ఫిబ్రవరి 15లోగా కార్యాలయంలో అందచేయాలన్నారు. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, మోటారు రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ధార్మిక, ఇతర ట్రస్టుల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు స్కాలర్‌షిప్పులు పొందేందుకు అర్హులని యల్లారావు తెలిపారు.

### పుట్టిన రోజు

# శుభాకాంక్షలు



జి. దేదీప్య
అమ్మ : జి. పుష్పాంజలి, నాన్న జి.జే. రవి
అన్న: జి. గగన్

### ఉద్యాన శాఖలో యంపిఈఓ పోస్టులకు 27న ఇంటర్వ్యూలు

**రాజధాని, గుంటూరు :** ఉద్యానశాఖలో 80 యం.పి.ఇ.ఓ. పోస్టులు భర్తీకి సంబంధించిన ఇంటర్వ్యూలు 27వ తేదీన జరగనున్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. గుంటూరులోని ఉద్యాన ఉప సంచాలకుల వారి కార్యాలయము, జి.డి.సి.యం.ఎస్. బిల్డింగ్, కన్నావారి తోట, గుంటూరులో ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. ఇంటర్వ్యూకు ఎన్నికైన అభ్యర్థులు ఉదయం 8 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావలెనని తెలిపారు. ఇంటర్వ్యూకు కావలసినఅభ్యర్థుల జాబితా, సర్టిఫికెట్ సమర్పణకు చెక్ లిస్ట్, మండలం కేటాయించుటకు ఆప్షనల్ ఫామ్ మరియు ఇంటర్వ్యూ కాల్ లెటర్ స్త్రబత్‌బతీ.అఅష.అఅ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఇతర వివరాలకు 8187890501 నెంబరులో సంప్రదించాలని కోరారు.










## క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎస్. రామోహనరావు : 8801933160, మందడం.

**దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్**
& జిరాక్స్ తీయబడును
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
**కౌసర్ : 9989035143, రాయపూడి.**

**ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్**
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
**షేక్ జానీ, సెల్ : 9948450791**

**వివాహ బంధం**
అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
**షేఖ్ జానీ : 9985394613**
అయ్యప్పనగర్, విజయవాడ.

**REALESTATE**

అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను. సంప్రదించండి 9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను. ఫోన్ : 9676844442

నవ్యాధ్రరాజధాని అమరావతి సీడ్ క్యాపిటల్ రింగులో ల్యాండుపూలింగ్‌లో ఇచ్చిన జరీబు పొలం 40 సెంట్లు కలదు. సంప్రదించండి 9440662699
Google Co-ordinates
16.561657, 80.476594

**రేమండ్ టైలర్స్**
మెయిన్ బజారు, తుళ్ళూరు

**చంద్రిక ట్రేడర్స్**
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : 9908073516

**కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్**
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : 97040748420

సన్నిధి వెంకట పున్నారావు ,ఎల్ఐసి ఏజెంట్
కేరాఫ్ వైభవ్ డ్రస్సెస్
బ్యాంక్ రోడ్డు, తుళ్ళూరు
సెల్ నెం. 9848407935

# త్వరలో విద్యుత్ షాక్

# పెరగనున్న ఛార్జీలు



**హైదరాబాద్ :** వినియోగదారులపై త్వరలో విద్యుత్ చార్జీల భారం పడనున్నది. అందులో భాగంగా దీనికి సంబంధించిన ప్రతిపాదనలను విద్యుత్ పంపిణీ సంస్థలు రూపొంచి ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలికి సమర్పించాయి. ఏడాదిలో 2400 యూనిట్ల కన్నా ఎక్కువ విద్యుత్ వాడిని వినియోగదారులపై వచ్చే ఏడాది (2016-2017) చార్జీల భారం పడేలా ప్రతిపాదనలు రూపొందించారు. ఈ ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తామని ఈఆర్‌సీ చైర్మన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఛార్జీల పెంపునకు అంగీకరిస్తే ఒక్క గుంటూరు జిల్లాలోనే అన్ని రకాల వినియోగదారులపై రూ.100 కోట్ల దాకా అదనపు భారం పడుతుంది. విద్యుత్ వాడకం 200 యూనిట్లు దాటితే విద్యుత్ చార్జీల బిల్లు పెరుగుతుంది. వినియోగదారుడు 200 యూనిట్లు దాటకుండా జాగ్రత్త పడాల్సి ఉంది. మధ్యతరగతి ప్రజానీకాని నగరం, పట్టణ ప్రాంతాల్లో 200 యూనిట్లు నుంచి 250 లోపు యూనిట్ల వాడకం జరుగుతున్నది. వేసవి కాలంలో ఎండ వేడిమిన తట్టుకోలేక ఏసీలు, కూలర్లు వాడకంతో పాటు శీతాకాలంలో చలి నుంచి కాపాడుకునేందుకు హీటర్లు వాడుకోవలసి వస్తున్నది. దీనికి తోడు గ్యాస్ భారాన్ని తగ్గించుకునేందుకు గ్రీజర్‌ను కూడా ఇప్పుడిప్పుడే మధ్య తరగతి ప్రజలు అందుబాటులోకి తెచ్చుకుంటున్నారు. దీంతో విద్యుత్ వాడకం అధికమవుతున్నది. దీనికి తోడు చైనా మీటర్ల ఇండికేటర్‌లు సైతం వేగంగా తిరుగుతుండటంతో యూనిట్లు పెరిగి పోతున్నాయి. 200 యూనిట్లు వినియోగం దాటితే స్లాబు రేటు మారిపోయి అదనంగా రూ.500 బిల్లు భారం పడుతుంది. ఈ విధానంలో 200 యూనిట్లు వాడకం దాటిన వారికి బిల్లుల పెంపునకు రంగం సిద్ధమైంది. అదనపు స్లాబు రేటుతో పాటు పెరిగే ఛార్జీలతో మరింత భారం వినియోగదారుడిపై పడుతుంది. ఇక నుంచి విద్యుత్ వినియోగదారులు తప్పనిసరిగా పొదుపును పాటిస్తే తప్ప ఈ గండం నుంచి గట్టెక్కలేరు.

# చిరస్మరణీయం మహాత్మా గాంధీ స్ఫూర్తి

**"1948 జనవరి 30వ తేదీ సాయంత్రం 5.17 గంటలకు మహాత్మా గాంధీ ఢిల్లీలోని బిర్లాహౌస్‌లో ప్రార్థనా సమావేశాన్ని ముగించి బయటకు వస్తున్నప్పుడు నాధూరాం గాడ్సే ఆయకు ఎదురుగా వచ్చారు. అప్పుడు గాంధీ పక్కనే ఉన్న సహచరి ఆచా ఛటోపాధ్యాయ గాడ్సేను పక్కకు నెట్టివేస్తూ ఆలస్యమైంది పక్కకు జరగండి అంటూ తోస్తూనే ఉంది. కానీ గాడ్సే పాయింట్ 380 ఏసీపీ, 606824 సీరియల్ నెంబర్ కలిగి బెరెట్టా ఎం1934 అనే మోడల్ సెమి-ఆటోమేటిక్ పిస్టల్‌తో గాంధీ ఛాతిలోకి మూడుసార్లు కాల్చారు.**



*67వ వర్ధంతి సందర్భంగా*
*ప్రత్యేక వ్యాసం*

మోహన్ దాస్ కరంచంద్ గాంధీ భారతీయులచే ఆదరింపబడుతున్న ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. ప్రజలు ఆయనను జాతిపితగా గౌరవిస్తారు. గాంధీ నమ్మే సిద్ధాంతాలు సత్యము, అహింస. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము ఆయన ఆయుధాలు. 20వ శతాబ్దిలోని రాజకీయ నాయకు లలో అత్యధికంగా మానవాళిని ప్రభావి తం చేసిన రాజకీయ నాయకునిగా కేబుల్ న్యూస్ నెట్‌వర్క్ నిర్వహించిన సర్వే గుర్తించింది.కొల్లాయి గట్టి,చేత కర్రబట్టి, నూలు వడికి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలు, కులాలుఒకటే అని చాటే ఆ మహాత్ముడు రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించాడు. సత్యాగ్రహము, అహింస పాటించడానికి ఎంతో ధైర్యం కావాలని బోధించాడు. మహాత్ముడని, జాతిపితని పేరెన్నికగన్న ఆయన ఆంగ్లేయుల పాలన నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. న్యాయవాద విద్యను అభ్యసించిన గాంధీకి 1893లో దక్షిణాఫ్రికాలోని నాటల్‌లోని ఒక న్యాయవాద కంపెనీలో సంవత్సరం కాంట్రాక్టు లభించింది. సంవత్సర కాలపరిమితితో కూడిన ఆ కాంట్రాక్టు కోసం దక్షిణాఫ్రికా వెళ్ళిన గాంధీ అక్కడే 21 సంవత్సరాలు గడిపాడు. కేవలం తెల్లవాడు కానందువల్ల రైలు బండి మొదటి తరగతిలోంచి నెట్టివేయడం, హోటళ్ళలోకి రానివ్వకపోవడం వంటి జాతి వివక్షతలు ఆయనకు సమాజంలోని అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు చూపాయి.. వాటిని ఎదుర్కోవలసిన బాధ్యతను గ్రహించి ఎదుర్కొని పోరాడే పటిమను ఆయన నిదానంగా పెంచుకున్నాడు. గాంధీ నాయకత్వ పటిమ వృద్ధి చెందడానికీ, ఆయన ఆలోచనా సరళి పరిపక్వం కావడానికి, రాజకీయ విధి విధానాలు రూపు దిద్దుకోవడానికి ఇది చాలా ముఖ్యమైన సమయం. ఒక విధంగా భారతదేశంలో నాయకత్వానికి ఇక్కడే బీజాలు మొలకెత్తాయి. భారతీయుల అభిప్రాయాలను కూడగట్టటమూ, అన్యాయాల పట్ల వారిని జాగరూకులను చేయడము ఆయన చేసిన మొదటి పని. 1894లో భారతీయుల ఓటు హక్కులను కాలరాచే ఒక బిల్లును ఆయన తీవ్రంగా వ్యతిరేకించాడు. బిల్లు ఆగలేదు గానీ, ఆయన బాగా జనాదరణ సంపాదించారు. ఇండియన్ ఒపినియన్ అనే పత్రికను ఆయన ప్రచురించాడు. సత్యాగ్రహం అనే పోరాట విధానాన్ని ఈ కాలంలోనే ఆయనఅమలు చేశాడు. ఇది ఆయనకు కేవలం పని సంపాదించుకునే ఆయుధం కాదు. నిజాయితీ, అహింస, సౌభ్రాతృత్వము అనే సుగుణాలతో కూడిన జీవితం గడపడంలో ఇది ఒక పరిపూర్ణ భాగము. గనులలోని భారతీయ కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించడానికి ఆయన మొదలు పెట్టిన సత్యాగ్రహము 7 సంవత్సరాలు సాగింది. 1913లో వేలాది కార్మికులు చెరసాలకు వెళ్ళారు. కష్టాలకు తట్టుకుని నిలిచారు. చివరకు దక్షిణాఫ్రికా ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన సంస్కరణలు చేపట్టింది. కానీ గాంధీకి బ్రిటిష్ వారిపై ద్వేషం లేదు. వారి న్యాయమైన విధానాలను ఆయన సమర్ధించాడు. బోయర్ యుద్ధకాలంలో ఆయన తన పోరాటాన్ని ఆపి, వైద్యసేవా కార్యక్రమాలలో నిమగ్నుడైనాడు. ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పతకంతో సత్కరించింది. ఈ కాలంలో అనేక గ్రంధాలు చదవడం వలన, సమాజాన్ని అధ్యయనం చేయడం వలన ఆయన తత్వము ఎంతో పరిణతి చెందింది. లియోటాల్‌స్టాయ్ రాసిన ది కింగ్డమ్ ఆఫ్ గాడ్ ఈజ్ వితిన్ యు, జాన్ రస్కిన్ అన్టూ దిలాస్ అనే గ్రంధాలు అయనను బాగా ప్రభావితం చేశాయి. కాని అన్నికంటే ఆయనాలోచనపై అత్యధిక ప్రభావం చూపిన గ్రంధము భగవద్గీత. గీతా పఠనం వల్ల ఆయనకు ఆత్మజ్ఞానము యొక్క ప్రాముఖ్యత, నిష్కామ కర్మ విధానమూ అలవాటయ్యాయి. అన్ని మతాలు దాదాపు ఒకే విషయాన్ని బోధిస్తున్నాయని కూడా ఆయన గ్రహించాడు. దక్షిణాఫ్రికాలో ఫీనిక్స్ ఫార్మ్, టాల్‌స్టాయ్ ఫార్మ్‌లలో ఆయన సామాజిక జీవనాన్ని, సౌభ్రాతృత్వాన్ని, ప్రయోగాత్మకంగా అమలుచేశాడు. ఇక్కడ వ్యక్తులు స్వచ్ఛందంగా సీదా సాదా జీవితం గడిపేవారు. కోరికలకు కళ్ళెం వేయడమూ, ఉన్నదేదో నలుగురూ పంచుకోవడమూ, ప్రతి ఒక్కరూ శ్రమించడమూ, సేవా దృక్పధమూ, అధ్యాత్మిక దృక్కోణమూ ఈ జీవితంలో ప్రధానాంశాలు. గాంధీ స్వయంగా ఉపాధ్యాయుడుగా, వంటవాడిగా, పాకీవాడిగా ఈ సహజీవ విధానంలో పాలు పంచుకున్నారు. ఈ సమయంలోనే ఆయన అస్పృశ్యతకు, కుల వివక్షతకూ, మత విద్వేషాలకు ఎదురు నిలవడం బోధించాడు. క్లుప్తంగా చెప్పాలంటే సంపూర్ణమైన జీవితం గడపడం ఆయన మార్గము. పోరాటాలు, సంస్కరణలూ ఆ జీవితంలో ఒక భాగము. ఒక అన్యాయాన్ని వ్యతిరేకించి, మరొక అన్యాయాన్ని సహించడం ఆయన దృష్టిలో నేరము. 1914లో గాంధీ భారతదేశానికి తిరిగి వచ్చాడు. భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమం అప్పుడే చిగురు వేస్తున్నది. భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో గాంధీ పాల్గనసాగాడు. అప్పటి ప్రధాన నేతలలో ఒకరైన గోపాల కృష్ణ గోఖలే గాంధీకి భారత రాజకీయాలు, సమస్యలను పరిచయం చేశాడు. చాలా మంది నాయకులకు ఇష్టం లేకున్నా గాంధీ మొదటి ప్రపంచ యుద్ధంలో బ్రిటీషు వారిని సమర్ధించి సైన్యంలో చేరడాన్ని ప్రోత్సహించాడు. బీహారులోని బాగా వెనుకబడిన చంపారణ్ జిల్లాలో తెల్లదొరలు, వారి కామందులూ ఆహార పంటలు వదిలి, నీలి మందు వంటి వాణిజ్య పంటలు పండించమని రైతులను నిర్భంధించేవారు. పండిన పంటకు చాలీచాలని మూల్యాన్ని ముట్ట చెప్పేవారు. పేదరికమూ, దురాచారాలు, మురికివాడలు అక్కడ ప్రబలి ఉన్నాయి. ఆపైన అక్కడ తీవ్రమైన కరువు సంబవించినప్పుడు సర్కారువారు పన్నులు పెంచారు. గుజారాత్‌లోని ఖేడాలోను ఇదే పరిస్థితి. గాంధీ ఆ పరిస్థితులను వివరంగా అధ్యయనం చేయించి 1918లో చంపారన్, ఖేడా సత్యాగ్రహాలు నిర్వహించారు. ప్రజలను చైతన్య వంతులుగా చేయడమూ, చదువునూ సంస్కారాన్నీ పెంచడమూ, జాతి వివక్షతను విడనాడడమూ, అన్యాయాన్ని ఖండించడమూ ఈ సత్యాగ్రహంలో భాగం. ఈ కార్యక్రమంలో ఉక్కుమనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గాంధీకి కుడి భుజంగా నిలిచాడు. ఇలా ఉద్యమ నాయకుడిగా అవతరించిన గాంధీ దేశ స్వాతంత్ర్య పోరాటంలో అనేక ఉద్యమాలు చేపట్టాడు. పలు సత్యాగ్రహాలు నిర్వహించాడు. జైలు జీవితం గడిపాడు. జైలులో ఉన్న సమయంలోనే ఆయన కార్యదర్శి మాధవ దేశాయ్ మరణించాడు. ఆయన సహధర్మచారిణి కస్తూరిబాయి మరణించింది. ఈ క్రమంలో గాంధీ ఆరోగ్యం బాగా క్షీణించింది.

స్వాతంత్ర్యానంతరం గాంధీప్రయత్నాలు హిందూముస్లిం విద్వేషాలను నివారించడానికి, ఆత్మ శోధనకు పరిమితమయ్యాయి. ప్రభుత్వం పరిస్థితిని అదుపు చేయలేని అసహాయ స్థితిలో పడింది. మొత్తం పోలీసు బలగాలు దేశ పశ్చిమప్రాంతానికి పంపబడ్డాయి. తూర్పు ప్రాంతంలోకల్లోలాలను అదుపు చేసే భారం గాంధీపై పడింది. దేశ విభజనతో ముఖ్యంగా పంజాబు, బెంగాల్‌లో పెద్ద ఎత్తున సంభవించిన వలసల వల్ల మత కలహాలు మారణకాండలు ప్రజ్వరిల్లాయి. 1947లో కాశ్మీరు విషయమై భారత్‌పాకిస్తాన్ యుద్ధం తరువాత ఇంటాబయటా పరిస్థితి మరింత క్షీణించింది. ముస్లిములందరినీ పాకిస్తాను పంపాలనీ, కలసి బ్రతకడం అసాధ్యమనీ వాదనలు నాయకులు స్థాయిలోనే వినిపించ సాగాయి. ఈ పరిస్థితి గాంధీకి పిడుగు దెబ్బ వంఇది. దీనిక తోడు విభజన ఒప్పందం ప్రకారము పాకిస్తానుకు ఇవ్వవలసిన55 కోట్ల రూపాలయను ఇవ్వడానికి భారత్ నిరాకరించింది. ఆ డబ్బు భారతదేశంపై యుద్ధానికి వాడబడుతుందని పటేల్ వంటి నాయకుల అభిప్రాయం.కాని అలా కాకుంటే పాకిస్తాన్ మరింత ఆందోళన చెందుతుందనీ, దేశాల మధ్య విరోధాలు ప్రబలి మత విద్వేషాలు సరిహద్దులు దాటుతాయనీ, అంతర్యుద్ధానికి దారితీస్తుందనీగాంధీ అభిప్రాయం. ఈ విషయమై ఆయన ఢిల్లీలో తన చివరి అమరణ నిరాహారదీక్ష ప్రారంభించాడు. ఆయన డిమాండ్లు రెండు. అవి 1. మత హింస ఆగాలి 2. పాకిస్తాన్‌కు 55 కోట్ల రూపాయలు ఇవ్వాలి.ఎవరెంతగా ప్రాథేయపడినా ఆయన తన దీక్షమానలేదు.చివరకు ప్రభుత్వం దిగివచ్చి పాకిస్తానుకు డబ్బు ఇవ్వడానికిఅంగీకరించింది. హిందూ, ముస్లిమ్, సిక్కు వర్గాల నాయకులు సఖ్యంగా ఉండటానికి కట్టుబడి ఉన్నామని ఆయన వద్ద ప్రమాణం చేశారు. అప్పుడే ఆయననిరాహార దీక్షవిరమించాడు. కాని ఈ మొత్తం వ్యవహారంలో గాంధీ పట్ల మతోన్మాదలు ద్వేషం బలపడింది. ఆయనపాకిస్తానుకూ, ముస్లిములకూ వత్తాసు పలుకుతున్నాడని హిందూ మతంలోని తీవ్రవాదులూ, హిందువుల కోసం ముస్లిము జాతీయతను బలిపెడుతున్నాడని ముస్లిములలోని తీవ్రవాదులూ ఉడికి పోయారు.

1948 జనవరి 30న గాడ్సే బృందం గాంధీని హత్య చేయటానికి విఫల ప్రయత్నం చేసింది. అందులో వారి అనుచరుడు మదన్ లాల్ అరెస్టయినాడు. ఈ విషయం గాంధీకి తెలిసిన మీదట మదన్‌లాల్‌ను ధైర్యం గల కుర్రాడని మెచ్చుకున్నాడట. ఆయన మాటలలోనే ఆయన ప్రతిస్పందన ఇలా ఉంది– "పిల్లలు ! వీళ్ళకి ఇప్పుడు అర్థం కాదు. నేను పోయాక గుర్తుకు తెచ్చుకుంటారు. ఆ ముసలాడు సరిగానే చెప్పాడని" అన్నారట.

1948 జనవరి 30వ తారీఖున ఢిల్లీలో బిర్లా నివాసం వద్ద ప్రార్థన సమావేశానికి వెళ్తుండగా ఆయనను నాథూరామ్ గాడ్సే కాల్చి చంపాడు. నెలకొరుగుతూ గాంధీ "హేరామ్" అన్నాడని చెబుతారు.1944 నుంచి 1948 వరకూ మహాత్మా గాంధీకి ఆంతరంగిక కార్యదర్శిగా పని చేసిన వెంకట కళ్యాణం ఆయన హత్య జరిగినప్పుడు పక్కనే ఉన్నారు. ఆయన మాటల ప్రకారం "1948 జనవరి 30వ తేదీ సాయంత్రం 5.17 గంటలకు మహాత్మా దాంధీ ఢిల్లీలోని బిర్లాహౌస్‌లో ప్రార్థనా సమావేశాన్ని ముగించి బయటకు వస్తున్నప్పుడు నాధూరాం గాడ్సే ఆయకు ఎదురుగా వచ్చారు. అప్పుడు గాంధీ పక్కనే ఉన్న సహచరి ఆచా ఛటోపాధ్యాయ గాడ్సేను పక్కకు నెట్టివేస్తూ ఆలస్యమైంది పక్కకు జరగండి అంటూ తోస్తూనే ఉంది. కానీ గాడ్సే పాయింట్ 380 ఏసీపీ, 606824 సీరియల్ నెంబర్ కలిగి బెరెట్టా ఎం1934 అనే మోడల్ సెమి-ఆటోమేటిక్ పిస్టల్‌తో గాంధీ ఛాతిలోకి మూడుసార్లు కాల్చారు. దీంతో బాపూజీ అక్కడికక్కడే కుప్పకూలారు. కానీ ఆ సమయంలో బాపు "హేరాం" అని ఉచ్చరించలేదు. గాంధీపై కాల్పులు జరిపిన గాడ్సే అనంతరం తనంతట తానే పోలీస్ అని కేక వేసి లొంగిపోయారు." గాంధీ అనుచరుల్లో ముఖ్యులైన శ్రీనందలాల్ మెహతా మాత్రం తాను ఇచ్చిన ఎఫ్ఐఆర్‌లో గాంధీ హేరాం అంటూ నేలకొరిగారనే సమాచారాన్ని ఇచ్చారు. గాడ్సే కాల్చిన ఒక బుల్లెట్ దాంధీ ఛాతిలోకి దూసుకొని పోగా మిగిలిన రెండు బుల్లెట్లు పొట్ట నుంచి దూసుకెళ్ళాయి.

ఢిల్లీ రాజఘాట్‌లోఅతని సమాధి మరియు స్మారక స్థలమైన రాజ్‌ఘాట్ వద్ద ఈ మంత్రమే చెక్కి ఉన్నది. మహాత్ముని మరణాన్ని ప్రకటిస్తూ జవహర్‌లాల్‌నెహ్రూ రేడియోలో అన్న మాటలు "మిత్రులారా! మన జీవితాల్లో వెలుగు అంతరించి, చీకటి అలుముకొన్నది.ఏమి చెప్పటానికి నాకు మాటలు కరవయ్యాయి. మన జాతిపిత బాపూ ఎప్పటిలాగా మన కంటికి కన్పించడు. మనసు ఓదార్చి, దారి చూపే పెద్దదిక్కు మనకు లేకుండా పోయాడు. నాకూ కోట్లాది దేశ ప్రజలకు ఇది తీరని శోకము".

గాంధీని గురించి గాడ్సే

"గాంధీని నిలదీయడానికి ఎటువంటి చట్టపరమయిన అవకాశం లేదు. అతనికి సహజ మరణం పొందే అకాశం ఇవ్వకూడదు అని నాకు అనిపించింది." అని గాడ్సే చెప్పాడు. గాంధీని తనెలా చంపాడో కూడా చెప్పాడు. "పిస్టల్ నా కుడి అరచేతిలో ఇముడ్చుకొని, రెండు చేతులూ ముకుళించి "నమస్తే" అన్నాను. నా ఎడమ చేతితో అడ్డంగా ఉన్న ఒక అమ్మాయిని పక్కకు తోసేసాను. ఆ తరువాత కాల్పులు జరిగాయి. తుపాకీ దానంతటదే పేలిందనిపించింది. నేను రెండు సార్లు కాల్చానా, మూడు సార్లు కాల్చాఆనా, అన్నది నా కెప్పటికీ తెలియని విషయం. గాంధీ గుండు దెబ్బ తగలగానే బద్దు పార్యం అని కింపడిపోయాడు. నేను తుపాకీని పైకెత్తి గట్టిగా పట్టుపకొని నిలుచుని "పోలీస్!పోలీస్" అని అరవటం మొదలు పెట్టాను. నేను ఈ పని ముందుగావేసుకొన్న పథకం ప్రకారం కావాలనే చేశానని అందరూ అనుకోవడమే నాకు కావాలి. అంతేకాని ఏదో క్షణికావేశంలో చేశానని అనుకోకూడదు. అక్కడ నుంచి తప్పించుకుని పారిపోవడానికి ప్రయత్నించాను కాని తుపాకీ వదిలించుకోవాలని అనుకుంటున్నానని గాని వెరూ అనుకోకూడదు. తుపాకీతో సహా పట్టుబడటమే నా అభిమతం. కానీ దాదాపు ఒక అర నిమిషం దాకా ఎవ్వరూ కదల లేదు.". నాధూరామ్ గాడ్సే హత్యా స్థలంనుండి పారిపోయే ప్రయత్నం ఏమీ చేయలేదు.అతిన్న నిర్బంధించి తుగ్లక్ రోడ్ పోలీసు స్టేషన్‌కు తీసుకొని వెళ్ళారు. అక్కడ ఉప పోలీస్ సూపరింటెండంట్ సర్దార్ జస్వంత్ సింగ్ మొదటి సమాచార నివేదిక తయారు చేశాడు. న్యాయ స్థానాలలో తగినవిచారణ అనంతరం నాథూరామ్ గాడ్సేనుఅతనికి హత్యలో సహకరించిన నారాయణ ఆప్టేలను1949 నవంబరు 15న ఉరి తీశారు.

గాంధీ స్ఫూర్తి

చరిత్ర కారుడు ఆర్.బి. కీట్ ప్రకారం మహాత్మా గాంధీ ఆలోచనా విధానం కాలంతో పాటు పరిపక్వత చెందినది. లండనులో చదువుకునే సమయంలో నిజాయితీ, నిగ్రహం, పవిత్రత, శాకాహారం అలవర్చుకున్నాడు. భారత దేశం తిరిగి వచ్చాక న్యాయవాదిగా పనిలో వైఫల్యం పొందటంతో దక్షిణాఫ్రికా వెళ్ళిన గాంధీఅక్కడ పాతికేళ్ళపాటు వివిధ భారతీయేతర సంస్కృతుల ఆలోచనలను అర్థం చేసుకున్నాడు. మహాత్మా గాంధీ పరిశీలనాత్మక మత వాతావరణంలో పెరిగాడు. జీవితాంతం అనేక మతపరమైన సంప్రదాయాల నుంచి స్ఫూర్తి పొందాడు. గాంధీ తల్లికి జైనులతో ఉన్న పరిచయాల వలన జైనమత ఆలోచనలైన కరుణ, శాకాహారం, ఉపవాసం, స్వీయ క్రమశిక్షణ, ప్రతిజ్ఞ తదితరాల ప్రాముఖ్యత, విలువల ప్రభావం గాంధీపై పడింది. ప్రారంభ దశలో ఉన్న జైన మత ప్రభావం తరువాతి కాలంలో గాంధీ ఆలోచన లకు మూలంగా నిలిచాయి. గాంధీ ఒక వ్యక్తి కాదు శక్తి.

---

### మధుమేహ వ్యాధిగ్రస్తులు

## కంటిచూపు విషయంలో జాగ్రత్తలు పాటించండి

### శంకర నేత్ర చికిత్సాలయం కంటి వైద్యులు డా॥నాదెళ్ల విష్ణువర్ధన్

**రాజధాని ప్రతినిధి- ఏలూరు రూరల్**

సర్వఇంద్రియాలలో కన్ను ప్రధానమైనదని, ముఖ్యంగా ఘగర్ పేషెంట్స్ కంటి సంరక్షణలో జాగ్రత్తలు తప్పని సరిగా తీసుకుంటే కంటిచూపును కాపాడుకోగలుగుతారని శంకర నేత్ర చికిత్సాలయ సూపర్‌స్పెషాలిటీ ఐ కేర్ ఆసుపత్రి వైద్యులు నాదెళ్ల విష్ణువర్ధన్ వివరించారు.ఏలూరు ఆర్ ఆర్ పేట శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి ప్రక్క సందులోని చికిత్సాలయంలో సూపర్ స్పెషాలిటి కంటి వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన రాజధాని వార్తలకు వివరించారు. సూపర్ స్పెషాలిటీ కంటి వైద్య సేవల్లో భాగంగా శంకర్ నేత్ర చికిత్సాలయంలో రెటీనా,కార్నియా,కాంప్రహెన్సివ్ విభాగాలను నెలకొల్పినట్లు తెలిపారు. రెటీనా,కార్నియా విభాగాల్లో ఎక్స్ అరవింద్ కంటి ఆసుపత్రి మధురై కు చెందిన వైద్యులు డాక్టర్ నీల రవి కిరణ్ ఎం.ఎస్, గుడిసేవ హేమలత ఎంఎస్,వైద్యులు సేవలందిస్తున్నారన్నారు.ఈ సందర్భంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు కంటి జబ్బుల విష యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నీల రవి కిరణ్ మాట్లాడుతూ మధుమేహ వ్యాధి గ్రస్తులు తప్పని సరిగా ఏడాదికి ఒకసారైనా తన కంటిని పరిక్ష చేయించుకోవాలన్నారు.దీని వలన వ్యాధి ఏస్థాయిలో ఉందన్నా విషయం గుర్తించవచ్చన్నారు.మధుమేహ వ్యాధిగ్రస్తుల విషయమై మాట్లాడుతూ కళ్లకు సంభందించి కంటి నరాలకు రక్తం సరఫరా చేసే రక్తనాళాలు ఉంటాయని, చిన్ని చిన్న రక్తనాణాల ద్వారా కంటికి రక్తం సరఫరా జరుగుతుందన్నారు.అయితే ఆ రక్త నాణాలు మూసుకుపోయే సందర్భాలలో రక్తనాణాలకు కవరింగ్ మాదిరిగా ఉండే నరాలు పాడవడం వల్ల అప్రాంతం ఉబ్బుతుందన్నారు. ఆబ్బిన ఆ ప్రాంతంలో రక్తనాళాలు బలహీనమౌతా యన్నారు. ఉబ్బిన రక్తనాణాల ద్వారా కొవ్వు లిపిడ్,రక్తం,వంటి పదార్ధాలు కణాలు ద్వారా లీక్ అవ్వడం వల్ల చారలు మాదిరిగా ఏర్పడతాయని ఆ పరిస్దితిని కంటివ్యాధి మొదటి దశలో ఉందని గుర్తించవచ్చన్నారు.

రక్త చారల మూలంగా కంటిలోని నాడీ కణాలు మృతిచెందడం మొదలు పెడతాయన్నారు. దానిని వైద్య పరిబాషలో మైక్రోన్యూరి జమ్స్ అంటారన్నారు. వాటి మూలంగా క్యావిటీ మూసుకు పోయి, వెనుక భాగంలో ఉన్న భాగానికి రక్తం అందకుండా పోతుందని దీని వల్ల కణాలకు ఆక్సిజన్ అందకపోవడంతో శక్తిని కోల్పోయి కణాలు మృతి చెందుతాయన్నారు.



డాక్టర్ నీల రవికిరణ్



డాక్టర్ నాదెళ్ల విష్ణువర్ధన్

వైద్య పరిబాషలో దీనిని ఇస్కీమియా అని అంటారన్నారు.దీనిని వ్యాధి రెండవ స్టేజ్‌గా గుర్తించవచ్చున్నారు మూడవ స్టేజ్‌లో మొదటి రెండు స్టేజ్‌లలో ఉన్న లక్షణాలు ఎక్కువ మోతాదులో వృద్ధి చెందివ్యాది చురుకుగా వ్యాప్తి చెందడం జరుగుతుందన్నారు.కంటి గ్రుడ్డు 360 డిగ్రీలు ఉంటే ఈ ఘగర్ వ్యాధి గ్రస్తులకు మొదటి రెండు స్టేజ్‌లలో 90 నుండి 180 డిగ్రీల వరకు కంటి చూపు దెబ్బతినే అవకాశం ఉందన్నారు.మూడవ స్టేజ్‌లో వ్యాది ఇంకా ఎక్కువ మోతాదులో ప్రవేశించి, వ్యాప్తిచెంది వ్యాది ముదురి కంటిచూపు మందగిస్తుందన్నారు.మధుమేహ వ్యాధిగ్రస్తులు తో పాటు ఇతర కంటి జబ్బులతో బాధ పడే రోగులు కంటి జబ్బుల విషయంలో అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వివరించారు.

---

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా పాత్రికేయులు కృషి చేయాలి

### మంత్రి కామినేని శ్రీనివాస్

**రాజధాని, గుంటూరు :** రాష్ట్రంలోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ఫలాలలు వారికి చేరడంలో పాత్రికేయలు కీలక పాత్ర వహించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డా. కామినేని శ్రీనివాస్ కోరారు. గుంటూరులోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఒక సంస్థ ఏర్పాటుచేసిన "మీట్ ది ప్రెస్" కార్యక్రమంలో ఆయన పాల్గని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన మాట్లా డారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైనన్ని మందులు సరఫరా చేస్తున్నామన్నారు. అలాగే బెడ్స్ కొరత తీరుస్తున్నామన్నారు. ఒప్పందం విధానంపై దాదాపు 500 మంది డాక్టర్లను నియమించామన్నారు. అదేవిధంగా వేయి మంది నర్సులను కూడా నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గతంలో కన్నా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖకు అదనంగా రూ.1500 కోట్లు కేటాయించిందని, మొత్తం రూ.5,800 కోట్లతో ప్రజలకు అన్ని విధాల మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జాతీయ, గ్రామీణ ఆరోగ్య మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.1200 కోట్లు మంజూరు చేసిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ వున్న అన్ని ఆసుపత్రులలో ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సిబ్బంది బదిలీల విషయమై మంత్రి డా. శ్రీనివాస్ మాట్లాడుతూ బదిలీలపై ఒకవిధానాన్ని త్వరలో రూపొందించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అందించవలసిన సేవలను సక్రమంగా అందించక, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సుమారు 600 నుండి డాక్టర్లకు చార్జీ మెమోలు జారీ చేశామని, అంతే కాకుండా మూడు ఇంక్రిమెంట్లు కోత విధించడం జరిగిందన్నారు. ప్రభుత్వ అధికారులుగా విధులు సక్రమంగా నిర్వహించవలసిన వైద్యాధికారులు సొంత ఆసుపత్రి నిర్వహణకు ప్రాధాన్యత నిస్తున్న వారిపై ప్రభుత్వం కఠినవంగా వ్యవహరిస్తుందని మంత్రి డా. శ్రీనివాస్ హెచ్చరించారు.

---

## డ్వాక్రా మహిళలను మోసం చేస్తున్న సర్కారు

### ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

**రాజధాని ప్రతినిధి, తాడేపల్లి :** డ్వాక్రా మహిళలను ప్రభుత్వం మోసం చేస్తోందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి ధ్వజమెత్తారు. తాడేపల్లి నులకపేటలోని ఎమ్మెల్యే రాజయ్య కాలనీలో శుక్రవారం జరిగిన రాజధాని ప్రాంత మహిళల సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గని ప్రసంగించారు. డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ చేస్తానని చెప్పిన ప్రభుత్వం రెట్టింపు అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని విమర్శించారు. ఎన్ఎల్ఆర్ రుణల పేరుతో మహిళలను మోసం చేసి వారి మధ్యనే గొడవలు సృష్టింస్తోందని ఆరోపించారు. రాజధాని వస్తే ఈ ప్రాంతం వెలిగిపోతుందని చెప్పారని, ఇప్పుడు పరిస్థితి పూర్తి భిన్నంగా ఉందన్నారు. విద్యావంతులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. రాజధానిలో వ్యవసాయ కార్మికులకు ఇచ్చే రూ.2.500 ఫించన్‌ను మహిళల పేరుతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.విజయ రాణి, తులశమ్మ, నాగలక్ష్మి, ఎం.రవి, లెనిన్ తదితరులు పాల్గన్నారు.


THE CONSTITUTION OF INDIA

WE, THE PEOPLE OF INDIA, having solemnly resolved to constitute India into a SOVEREIGN DEMOCRATIC REPUBLIC and to secure to all its citizens:
JUSTICE, social, economic and political;
LIBERTY of thought, expression, belief, faith and worship;
EQUALITY of status and of opportunity; and to promote among them all
FRATERNITY assuring the dignity of the individual and the unity of the Nation;
IN OUR CONSTITUENT ASSEMBLY this twenty-sixth day of November, 1949, do HEREBY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSTITUTION.

"భారతదేశ ప్రజలమైన మేము భారత దేశాన్ని "సర్వ సత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణంతంత్ర రాజ్యంగా" నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘీక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలతో స్వాతంత్ర్యాన్ని, అంతస్తుల్లోనూ అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చి వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి మన రాజ్యంగ పరిషత్తులో ఎంపిక చేసకుని, చట్టంగా రూపొదించకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేమే ఇచ్చుకున్నాం."- ఇది మన రాజ్యాంగ ప్రవేశిక.



# 67వ గణతంత్ర దినోత్సవం

మనకి మనం రూపొందించుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి ఆరు దశాబ్దాలు పైగా గడిచిపోయింది. ప్రజల ఆశలను, ఆశయాలను, అవసరాలను ప్రతిబింబించే విధంగా, విభిన్న జాతుల సంస్కృతికి, సంస్కారానికి అద్దం పట్టేలా సమాజ జీవన ప్రణాళికగా రాజ్యాంగాన్ని రూపొందించారు. రాజ్యాంగ నిర్మాతలు, అనేక దేశాల రాజ్యాంగాలను, విధానాలను పరిశీలించి దేశ పరిస్థితులను, భావి తరాలలో ఎదురవ్వబోయే పరిణామాలను సమాలోచించి ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు చేసుకోవడానికి అనుకూలమైన విధానాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు. రాజ్యంగ రూపకల్పనకు 1947 ఆగస్టు 29న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటి ఏర్పడింది. ఈ కమిటీ దాదాపు రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజుల అవిరళ కృషి జరిపిన తరువాత రాజ్యాంగం రూపుదిద్దుకుంది. ఈ క్రమంలో 1950 జనవరి 24వ తేదీన దాదాపు 308 మంది అసెంబ్లీ సభ్యులతో ఆమోదం పొందింది. ఆ తరువాత రెండు రోజులకు అంటే 1950 జనవరి 26 గురువారం ఉదయం పదిగంటల పద్దెనిమిది నిముషాల సమయంలో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అప్పుడే భారత దేశం "సర్వసత్తాక గణతంత్ర" రాజ్యంగా అవతరించింది. బ్రిటిషు కాలం నాటి 1935 చట్టం నుంచి అనేక భాగాలు ఈ రాజ్యాంగంలో ప్రవేశించాయి. వీటితో పాటు అమెరికా రాజ్యాంగం నుండి ప్రాథమిక హక్కులు, ఇంగ్లాండు రాజ్యాంగం నుండి సమాఖ్య విధానాన్ని, జర్మనీ నుంచి అత్యవసర పరిస్థితుల నిబంధలను, ఐర్లాండ్ నుండి ఆదేశక సూత్రాలు, అధ్యక్ష ఎన్నిక విధానాలను దక్షిణాఫ్రికా నుండి రాజ్యాంగ సవరణ పద్దతులను స్వీకరించి మన రాజ్యాంగంలో ప్రవేశపెట్టారు. తొలుత 395 ప్రకరణలు, ఎనిమిది షెడ్యూళ్ళతో రూపొందిన మన రాజ్యాంగం కాలానుగుణమైన మార్పుల నేపథ్యంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా "లౌకిక(సెక్యులరిజం)", "సామ్యవాద(సోషలిస్టు)"అనే పదాలు ప్రవేశికలో చేర్చబడి నేటికి 444 ప్రకరణలు, పన్నెండు షెడ్యూళ్ళతో అతి పెద్ద రాజ్యాంగంగా అవతరించి ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలకే ఆదర్శంగా నిలిచింది.



## ప్రాథమిక హక్కులు

భారత రాజ్యాంగం మూడో భాగం 12 నుండి 35 నిబంధనలు భారత పౌరుల ప్రాథమిక హక్కులను గురించి తెలుపుతుంది. భారత రాజ్యాంగం భారత పౌరులకు ఏడు ప్రాథమిక హక్కులను ఇచ్చింది. అయితే 1978లో జరిగిన 44వ రాజ్యాంగ సవరణ ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల నుంచి తొలగించింది. ఇదిపోను ప్రస్తుతం ఆరు ప్రాథమిక హక్కులు మాత్రమే ఉన్నాయి.

1. సమానత్వపు హక్కు(140-18 నిబంధనలు)
2. స్వాతంత్ర్యపు హక్కు (19-22 నిబంధనలు)
3. దోపిడీని నిరోధించే హక్కు (23-24 నిబంధనలు)
4.మత స్వాతంత్ర్యపు హక్కు (25-28 నిబంధనలు)
5. సాంస్కృతిక విద్యా సంబంధమైన హక్కులు(29-30) నిబంధనలు
6.రాజ్యాంగ పరిహార హక్కు (32 నిబంధన)

*ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు భారత పౌరులు న్యాయస్థానాలను ఆశ్రయించ వచ్చు*

## ఆదేశ సూత్రాలలో కొన్ని ముఖ్యమైనవి ఇలా ఉన్నాయి

1. ప్రజా సంక్షేమ సాధనకు అవసరమైన సాంఘీక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని చేకూర్చే సమాజాన్ని స్థాపించడం.
2. ప్రత్యేకంగా ఈ క్రిందివాటి కోసం కృషి చేయడం
   - ఎ. పౌరుల జీవనోపాధికి తగిన సౌకర్యాల కల్పన
   - బి. సమిష్టి సౌభాగ్యం కోసం దేశ సంపద సక్రమ పంపిణీ
   - సి. స్త్రీ, పురుషులకు సమాన వేతనాలు
   - డి. కార్మికుల ఆరోగ్య రక్షణ
   - ఇ. బాల్య, యవన దశలలో పిల్లలు నైతిక, భౌతిక, దుర్వ్యసనాలకు లోనుకాకుండా కాపాడటం
3. స్వపరిపాలనా సంస్థలుగా గ్రామ పంచాయతీలను స్థాపించడం
4. నిరుద్యోగులకు, వృద్ధులకు, అనారోగ్యానికి గురైన వారికి తగిన సహాయం చేయడం
5. పనిలో న్యాయమైన మానవతా పరిస్థితులను, ప్రసూతి సౌకర్యాలను కల్పించడం
6. కార్మికులకు తగిన వేతనాలను, ప్రామాణిక జీవనం, విశ్రాంతి, వైజ్ఞానిక కార్యక్రమాలలో పాల్గనే అవకాశం కల్పించడం
7. కుటీర పరిశ్రమలను స్థాపించడం
8. పౌరులందరికీ ఒకే ఉమ్మడి సివిల్ కోడ్‌ను రూపొందించడం
9. రాజ్యాంగం అమలులోకి వచ్చిన 10 సంవత్సరాల నుండి 14 సంవత్సరాలలోపు పిల్లలందరికి ఉచితంగా ప్రాథమిక విద్యను బోధించడం
10. వెనుకబడిన వర్గాలకు, షెడ్యూల్డు కులాలకు,తరగతులకు విద్య, ఆర్థిక వ్యవహారాలలో అవకాశాలను పెంపొందించడం. వారు సాంఘీక అన్యాయానికి గురికాకుండా కాపాడటం
11. మద్యపానము, ఆరోగ్యానికి హాని కల్గించే మత్తు పదార్థాలను నిషేధించడం
12. ఆధునిక శాస్త్ర పద్దతులలో వ్యవసాయం, పశుపోషణలను పెంపొందించడం, ప్రత్యేకంగా ఆవులను, దూడలను వాటి జాతులను కాపాడి వృద్ధి చేయడం, గోవధ నిషేధించడం
13. చారిత్రక ప్రాధాన్యత గల, జాతీయ ప్రాముఖ్యత గల ప్రాచీన కట్టడాలను కాపాడటం
14. కార్య నిర్వాహక శాఖ నుండి న్యాయ శాఖను వేరు చేయడం
15. అంతర్జాతీయ రంగంలో శాంతి భద్రతలను పరస్పర గౌరవ సంబంధాలను పెంపొందించడం. అంతర్జాతీయ న్యాయ ఒప్పందాల పట్ల గౌరవాన్ని పెంపొందించడం, అంతర్జాతీయ వ్యవహారాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడానికి ప్రోత్సహించడం.

**42వ రాజ్యాంగ సవరణ ద్వారా నాలు కొత్త ఆదేశా సూత్రాలను రాజ్యాంగంలో చేర్చారు**

16. ఉచిత న్యాయ సహాయాన్ని కల్పించడం
17 పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించడం
18. నిర్మలమైన వాతావరణాన్ని వన్యమృగ సంపదను పరిరక్షించడం
19. స్వేచ్ఛగా, హుందాగా బాలలు వికాసాన్ని పొందడానికి అవకాశాలను కల్పించడం

**44వ రాజ్యాంగ సవరణ ద్వారా మరో కొత్త ఆదేశ సూత్రాన్ని కూడా చేర్చారు**

20. భిన్న ప్రాంతాలలోని వ్యక్తుల మధ్య సమూహాల మధ్య అంతస్తు, అవకాశాలు, సదుపాయాలలో అసమానతలను తొలగించడానికి, ఆదాయాలలో అసమానతలు వీలైనంత తగ్గించడానికి కృషి చేయడం

## గత ఏడాది ప్రత్యేకతలు

గత ఏడాది రిపబ్లిక్ డే వేడుకల్లో ఆర్మీ, నేవి, ఎయిర్‌ఫోర్స్ దళాలు మొత్తం మహిళలతోనే వచ్చాయి. మహిళా సైనికులు రాజ్‌పథ్ ముందు తమ విన్యాసాలను ప్రదర్శించారు. ఆర్మీలో చెన్నై నుంచి వచ్చిన దివ్య అజిత్...తాము కూడా యుద్ధ క్షేత్రంలో పనిచేయాలని అనుకుంటున్నట్లు చెప్పారు. తాము ఎవరికంటే తక్కువ కాదని ఆమె అన్నారు. ఇంతకు ముందు ఆర్మీడే సందర్భంగా కూడా మహిళల పరేడ్‌చేశామని, ఇప్పుడు రిపబ్లిక్ డేలోనూ పరేడ్ శామని చెప్పారు. ఇందుకే యుద్ధ క్షేత్రంలోనూ తమ సత్తా చాటుతామన్నారు. అమెరికా అధ్యక్షుడు పేండ్‌కు ముఖ్య అతిధిగా రావడం కూడా ఇదే తొలిసారి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బరాక్ ఒబామాను ఆహ్వానించారు. గత ఏడాది నవంబరులోనే ఒబామాకు ట్వీట్ చేశారు. ఆయన దాన్ని మన్నించి సతీసమేతంగా వచ్చారు. ముఖ్య అతిధిగా వచ్చిన నాయకుడు భారత రాష్ట్రపతితో పాటు ఒకే వాహనంలో రాకుండా వేరే సొంత వాహనంలో రావడం ఈ సారే ప్రథమం. భద్రతా కారణాల రీత్యా ఒబామా తనదబీస్ట్ వాహంలోనే వేదిక వద్దకు చేరుకున్నారు. సీఆర్పీఎఫ్ జవాన్లు తొలిసారిగా ఎరేడ్‌లో కోబ్రా దళాలను ప్రదర్శించారు. భారత్ సైనిక పాటవాన్ని చాటే లాంగ్ రేంజ్అడ్వాన్స్ మిగ్- 29 ఫైటర్ జెట్‌ను ప్రదర్శించారు.



## ప్రాథమిక విధులు

42వ భారత రాజ్యాంగ సవరణ ద్వారా 1976లో 10 ప్రాథమిక విధులను చేర్చారు. ఇవి భారత రాజ్యాంగంలోని నాల్గవ భాగంలో ఉన్నాయి

1. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని జాతీయ పతాకాన్ని గౌరవించాలి
2. మన జాతీయ ఉద్యమాన్ని ఉత్తేజపరికచన ఉదాత్త ఉత్తమ ఆశయాలను కాపాడాలి
3. భారత దేశ సమగ్రతను సార్వభౌమత్వాన్ని పరిరక్షించాలి
4. దేశ రక్షణకు కంకణం కట్టుకోవాలి. అవసరమైతే జాతీయ సేవలో పనిచేయాలి
5. భారత పౌరుల మధ్య సౌభ్రాతృత్వ భావాలను పెంపొందించాలి
6. భారత జాతి ఉమ్మడి సంస్కృతిని పరిరక్షించాలి
7. మహిళల గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే చర్యలను నిరసించి నిరోధించాలి
8. సహజ వాతావరణాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, వాటిని సంరక్షించాలి. భూతదయ చూపించాలి
9. శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధికి తోడ్పడాలి. వ్యక్తిగత సామాజిక వికాసానికి కృషి చేయాలి
10. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను కాపాడాలి. దౌర్జన్యాన్ని విడనాడాలి

## ఈ ఏడాది ప్రత్యేకత

ఈ ఏడాది జరిగే రిపబ్లిక్ డే వేడుకలకు ఓ ప్రత్యేకత ఉంది. గతంలో మునుపెన్నడూ లేని విధంగా ఈ సారి జరగనున్న పరేడ్‌లో మొట్టమొదటిసారి ఓ విదేశీ సైన్యం వేడుకల్లో పాల్గొననుంది. అంతేకాదు కవాతులో పాల్గొనే త్రివిధ దళాల బృందాలను తగ్గించడంతో పాటు పరేడ్ నిడివిని కూడా భారీగా తగ్గించారు. దేశ చరిత్రలో ఓ విధేశీ సైన్యం, భారత సైన్యంతో కలిసి పరేడ్‌లో పాల్గనడం ఇదే తొలిసారి. ఈ ఏడాది జరిగే రిపబ్లిక్ డే పరేడ్ వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ హోలాండ్ ముఖ్య అతిధిగా విచ్చేస్తున్నారు. దీంతో భారత్ కొత్త సంప్రదాయానికి తెర తీసింది. ఎర్రకోట పరేడ్‌లో ఫ్రెంచ్ సైనిక దళం భారత సైన్యంతో కలిసి పాల్గననుంది. ఇందుకోసం ఫ్రెంచ్ సైన్యం ఇప్పటికే భారత్‌కు చేరుకుంది. 14 జులై,1789న బాసిల్స్ కోట ధ్వంసాన్ని పురస్కరించుకుని(ఫ్రెంచి విప్లవానికి నాంది) 2009లో ఫ్రాన్స్‌లో జరిగిన వేడుకల్లో భారత్ అతి పురాతన రెజిమెంట్ మరాఠా లైట్ దళం పాల్గొంది. పారిస్‌లోని ప్రఖ్యాత చాంప్స్ ఎల్సీ వద్ద ఫ్రెంచ్ సైన్యంతో కలిసి భారత్ దలం పరేడ్ చేసింది. ఆ వేడుకల్లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కాగా భారత రిపబ్లిక్ పరేడ్‌లో ఫ్రెంచ్ ప్రతినిధి పాల్గొనడం ఇది ఐదోసారి. ప్రపంచంలో ఏ దేశ ప్రతినిధి కూడా ఇన్ని సార్లు పాల్గొన లేదు. రక్షణ, శక్తి, అంతరిక్షం, వాణిజ్యం వంటి రంగాల్లో భారత్-ఫ్రాన్స్‌లు బలమైన సంబంధాలను కలిగి ఉన్నాయి.

### ఈ ఏడాది ఒంటెల దళం కనిపించదు

గణ తంత్ర వేడుకల చరిత్రలో మొదటిసారి బీఎస్ఎఫ్‌కు చెందినొంటెల దళం లేకుండా పరేడ్ జరగనున్నది. వేడుకల్లో 90 మంది సభ్యులు గల బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఒంటెల దళం, బ్యాండ్ కాంటింజెంట్ పాల్గనడం లేదని అధికారులు తెలిపారు. వారు రిహార్సల్స్‌లో కూడా పాల్గొనలేదని పేర్కొన్నారు. ఈ దళం మొట్టమొదటి సారిగా 1976లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొంది. అప్పటి నుంచి ప్రతీ ఏడాది జనవరి 26న రాజ్‌పథ్‌లో నిర్వహించే గణతంత్ర వేడుకల్లో పాల్గొంటూ వచ్చింది. ఇందులో రెండు బృందాలు ఉంటాయి. 54 మందితో కూడిన ఓ బృందంతో పాటు 36 మంది సభ్యుల బ్యాండ్ బృందం కూడా ఉంటుంది.

## ఆదేశ సూత్రాలు

భారత రాజ్యాంగంలోని 4వ భాగంలోని 38 నుండి 51 గల నిబంధనలు ఆదేశ సూత్రాలను వివరిస్తాయి. ఆదేశ సూత్రాలు ఐరిష్ రాజ్యాంగం నుంచి గ్రహించబడినాయి. భారత పౌరుల పట్ల ప్రభుత్వం నిర్వహించాల్సిన బాధ్యతలను ఆదేశ సూత్రాలు వివరిస్తాయి. భారత దేశ రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాలను ప్రధానంగా మూడు వర్గాలుగా విభజించవచ్చు.

1. శ్రేయోరాజ్య నిర్మాణానికి తోడ్పడే నియమాలు
2.గాంధేయ సిద్ధాంతానికి అనుగుణమైన నియమాలు
3. అంతర్జాతీయ స్నేహ సంబంధాలకు అవసరమైన నియమాలు



## ఏం సాధించాం?

"విదేశీయుల నుండి స్వాతంత్ర్యం పొంది, మనల్ని మనం పరిపాలించుకోవడానికి రాజ్యాంగాన్ని నిర్మించుకుని ఎంత స్వేచ్ఛాయుత సహజీవనం గడుపుతున్నపటికీ, ప్రపంచ దేశాలతో పోటీపడి చెప్పుకోతగ్గ అభివృద్ధి సాధించినప్పటికీ కొన్ని రంగాలలో కనీస స్థాయి అభివృద్ధిని కూడా చేరుకోలేక పోవడం మన వెనుకబాటు తనానికి నిదర్శనంగానే చెప్పుకోవాలి. ఈ అరవైఐదేళ్లలో రాజ్యాంగ నిర్మాతల ఆశయాలకు అనుగుణంగా పనిచేశామా? అని ప్రశ్నించుకుని ఆత్మ విమర్శ చేసుకోవలసిన పరిస్థితి ఇప్పుడు కొనసాగుతున్నది. శాస్త్ర సాంకేతిక రంగాలలో మిగిలిన దేశాల కన్నా మెరుగ్గా ఉన్నాం. సైనిక పాటవాన్ని అమోఘంగా పెంచుకున్నాం. అవసరాలకు అనుగుణంగా అణు సంపదను పెంపొందించుకోవడంలోనూ అభివృద్ధి సాధించాం. విశ్వ రహస్యాలు ఛేదించడంలో ముందున్నాం. ఆర్థిక మాంద్య పరిస్థితుల్లో అగ్ర దేశాలకు సలహాలిచ్చే స్థాయికి ఎదిగాం. ఇలా ఎంత సాధించినా ఇంకా ఎక్కడో-ఏ రూపంలోనో- అభివృద్ధి ఫలాలు సగటు జీవులకు మరి ముఖ్యంగా దారిద్ర్య రేఖకు దిగువున వున్న వారికి చేరవేయడంలో వెనుకబడే ఉన్నాం. నేడు దేశంలోనూ, దేశం వెలుపలా అనేక సమస్యలు, సవాళ్ళు మనల్ని భయ భ్రాంతుల్ని చేస్తున్నాయి. రాజ్యాంగంలో రూపొందించుకున్న సమాన హక్కులు అందరికీ అందడం లేదు. ఆర్థిక, సామాజిక, రాజకీయ వ్యత్యాసాలు నానాటికి పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. నిరక్షరాస్యత, వైద్యసౌకర్యాలు, పౌష్టికాహాలలోపం, మత,కుల, ప్రాంతీయ తత్వాలు, బాల కార్మిక వ్యవస్థ, లంచగొండితనం, తదితరాలు సామాజికంగా, రాజకీ యంగా సాంస్కృతికంగా అభివృద్ధికి అంతరాయంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఉగ్రవాదం, తీవ్రవాదాల నుండి దేశ భద్రతకు పెను ప్రమాదం ఏర్పడునున్నది. స్వతంత్ర దేశంలో మనం నిర్మించుకున్న వ్యవస్థలను మనమే ఎగతాళి చేసుకునేలా పరిస్థితులు కొనసాగుతున్నాయి. అమెరికాకు చెందిన "గాలప్" సంస్థ భారత్‌లో అవినీతిపై నిర్వహించిన సర్వేలో దశాబ్దకాలం క్రితం కన్నా ఇప్పుడు దేశంలో అవినీతి ఎక్కువగా ఉన్నదని దాదాపు 47 శాతం మంది తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. అప్పుడూ, ఇప్పుడూ ఒకేలా ఉన్నదని 27 శాతం మంది అభిప్రాయ పడ్డారు. అవినీతికి వ్యతిరేకంగా సమర్థవంతంగా ప్రభుత్వం పోరాడటం లేదని నిరుద్యోగ యువత అభిప్రాయ పడుతున్నది. అన్ని రంగాలను అవినీతి, అనైతికత, అవకాశవాదం ఆవహించిఉన్నాయి. అరాచక, అసాంఘీక, అనైతిక అశ్లీల భావాలు ప్రజలలో విస్తృతంగా వ్యాపిస్తున్నాయి. అన్ని రంగాలలోనూ కృత్రిమత చోటు చేసుకుంది. దేశ అభివృద్ధి గురించి ఆలోచించలేని వారు అనేక రకాలుగా పతనమైన వారెందరో నేడు నాయకులుగా, ప్రభుత్వ నిర్వాహకులుగా పెత్తనం చేస్తున్నారు. అందినంత మేరకు అక్రమార్జనే ధ్యేయంగా ప్రవర్తిస్తున్నారు. న్యాయ వ్యవస్థ సైతం విమర్శలు ఎదుర్కొనే విపత్కర పరిణామాలు నేడు చోటు చేసుకున్నాయి. ప్రజాస్వామ్యాన్ని, సర్వమత సమ భావాన్ని, సంక్షేమ రాజ్య లక్ష్యాలను, ప్రగతి ప్రణాళికలను పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారు. మన రాజ్యాంగ వ్యవస్థలు సంకుచిత రాజకీయాలకు నిలయాలుగా మారాయి. చివరకు ప్రజలు బ్రిటీషు వారి పాలనే బాగున్నదనే భావాలకు లోనైన పరిస్థితి కనిపిస్తున్నది.

దాదాపు రెండు వందల సంవత్సరాలపాటు పరాయి పాలనలో మగ్గి, ఎందరో త్యాగ ధనుల ఉద్యమాలతో, పోరాటాలతో దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించుకున్నాం. ఎన్నో కష్టాలు, నష్టాలు, త్యాగాలు ఫలితంగా మహామహులు మరెందరో తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి దేశ స్వాతంత్ర్యఉద్యమంలో అశువులు బాసిన నేపథ్యంలో సాధించుకున్న స్వరాజ్యం అభివృద్ధిలో అంతంత మాత్రంగానే ఉన్నది. భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనంగా నిలిచిన భారతావనిలో అందరికి సమానావకాశాలు కల్పించే లక్ష్యంతో అందరిని సమ దృష్టితో చూడాలనే సదాశయంతో మనల్ని మనం పరిపాలించుకోవడానికి రూపొందించుకున్న విధి విధానాల చట్రమే రాజ్యాంగం. కాని నేటి పరిస్థితుల్లో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం,సౌభ్రాతృత్వం పునాదులపై మనం నిర్మించుకున్న ప్రజాస్వామ్య సౌధం భ్రాంతిగానే మిగిలిపోనున్నదా?

మహిళలకు సమాన అవకాశాలు లేకపోవడం, వరకట్నం, బాల్య వివాహాలు వంటి దురాచారాలు ఇంకా కొనసాగడం అభివృద్ధి సూచికలు అనగలమా? పరిస్థితులు ఏవైనా, పరిణామాలు ఎలా ఉన్నా అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నది నిర్వివాదాంశం. ప్రతి ఏడాది గణతంత్ర దినోత్సవం రోజున సాధించిన అభివృద్ధిని శకటాల రూపంలో ప్రదర్శించుకుంటూ, త్రివిధ దళాలు చేసే విన్యాసాలతో వాటి సామర్థ్యాన్ని అంచనా వేసుకుంటూ అనేక సందర్భాలలో అసమాన ధైర్య సాహసాలు కనబరిచిన వారికి అవార్డులిచ్చుకుంటూ, అమరులకు నివాళులు అర్పించుకుంటూ వేడుకల జరుపుకోవడం ముదావహమే కానీ- ప్రత్యక్షంగానో, పరోక్షంగానో దేశ ప్రగతికి సవాళ్లుగా నిలుస్తున్న అనేక సమస్యలను, సవాళ్ళను పరిష్కరించడానికి చొరవచూపడంలో ప్రదర్శించే ధైర్యసాహసాలే నిజమైన గణతంత్ర వేడుకలకు చిహ్నాలు. అవే మన దేశ ప్రగతికి రథ చక్రాలు. దక్షిణాసియాలోనే కాక ప్రపంచ దేశాల్లోనే భారత్‌కు లభించే సమున్నత స్థితికి ప్రతీకలు. **చివరిగా**

"రాజ్యాంగం ఎంత ఉత్తమమైనదైనా-పనిచేసే వ్యక్తులు దుష్టులైనప్పుడు ఆ రాజ్యాంగం కూడా చెడ్డగా మారి పోతుంది.

- రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్

# ఆరోగ్యం

డాక్టర్ దీపక్ వర్మ
బి.హెచ్.ఎమ్.ఎస్.



## ఎలోపిషియా (హెయిర్ ఫాల్) జుట్టు రాలుట

ప్రతి మనిషికి యుక్త వయసు నుండి మొదలయ్యే సమస్య ఈ అతిగ జుట్టు రాలుట. ఈ సమస్యసాధారణమైనదే అయినా ప్రతి మనిషికి తన వ్యక్తిగత కారణాలను బట్టి, శారీరక, మానసిక, జన్యుపరమైన సమస్యలు కారణాలుగా ఉంటాయి. జుట్టు రాలుట అనే ఈ సమస్య వెనుక అనేకమైన కారణాలు ఉంటాయి. కాబట్టి ఆయా కారణాలను సహజ సిద్ధంగా తొలగించనంతవరకు ఈ సమస్య శాశ్వతంగా తొలుగుట జరగదు.

**ముఖ్యమైన పలు కారణాలు**

- మానసిక వత్తిడి
- హార్మోనల్ సమస్యలు
- పోషణ లోపాలు
- ఫంగల్ ఇన్‌ఫెక్షన్‌లు, బాక్టిరియల్ ఇన్‌ఫెక్షన్‌లు
- చర్మ సంబంధిత వ్యాధులు
- దీర్ఘకాలిక రోగాలు, హైపోథైరాయిడిజమ్, హైపర్‌థైరాయిడిజమ్, మధుమేహం
- డాండ్రఫ్
- హెయిర్ ఫాలిస్లిస్‌లో ఇన్‌ఫెక్షన్ లేదా వదులుగా అవ్వడం
- కెరాటిన్ అనే ప్రొటిన్ లోపాలు
- కాల్షియం లోపాలు
- జుట్టు నుండి కెరటిన్ అనే ప్రొటిన్ తగ్గిపోవడం వలన జుట్ట జీవం కోల్పోవడం, రాలడం జరుగుతుంది
- రక్త హీనత, స్త్రీలలో గర్భాశయ, అండాశయ సమస్యలు
- జీర్ణ కోశ సమస్యల వలన
- టైఫాయిడ్, మలేరియా లాంటి జ్వరాలు కూడా జుట్టు అతిగా రాలుటకు కారణాలుగా ఉండును

**రకాలు**

| | | |
|---|---|---|
| 1. | అలోపిషియా ఏరియాటా | : అక్కడక్కడ జుట్టు రాలుట |
| 2. | అలోపిషియా టటలిస్ | : పూర్తిగా జుట్టురాలుట లేకపోవడం |
| 3. | అలోపిషియా యూనివర్సిలిస్ | : ఒంటిలో అన్ని చోట్ల జుట్టు రాలుట |
| 4. | అలోపిషియా బార్బెయి | : గడ్డం దగ్గర జుట్టు రాలుట |
| 5. | అండ్రోజెనిటిక్ అలోపిషియా | : ఈ రకం ఆడ మరియు మగ ఇద్దరిలో కనపడును. జుట్టు పలచగా అవ్వడం, రాలిపోవడం దీని లక్షణం |

**జాగ్రత్తలు**

- కాస్మొటిక్స్ వాడకం తగ్గించుకోవాలి, సహజమైన వస్తువులకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఒత్తిడిని దూరం చేసుకునేందుకు, సరైన వ్యాయామం, ఉపాసన, యోగ వంటివి చేసుకోవాలి
- పోషణగల ఆహారం తీసుకోవాలి
- శారీరక శుభ్రతను పాటించాలి
- తలకు సరైన రక్త ప్రసరణ కోసం సహజమైన నూనెలతో అప్పుడప్పుడు మర్ధన ఉపయోగపడుతుంది
- సిగరెట్ స్మోకింగ్, మధ్యపానానికి దూరంగా ఉండాలి
- దీర్ఘకాలిక రోగాలకు తగిన చికిత్స, శాశ్వత పరిష్కారం కొరకు ప్రయత్నించాలి

**పరీక్షలు :** సిబిసి, ఈఎస్సార్, హార్మనల్ ఎస్సే, సీరమ్ విట్ డి,ఎస్‌ఆర్ కాల్షియమ్ మొదలగునవి

**హోమియో వైద్యం :**

ఈ సమస్యకుపైన వివరించిన కారణాలు కనుగొని వాటికి ప్రత్యేక వైద్యం ఇవ్వడం వలన సమస్యకు శాశ్వత పరిష్కారం లభించును. దుష్పరిణామాలను ప్రత్యేకంగా ముందుగా అడ్డుకోవడం జరుగుతుంది. జన్యుపరమైన సమస్యలు, కుటుంబపరంగా, వంశపారంపర్యంగా ఉన్న రోగాలు కూడా రోగాన్ని దృఢపరుచుకోవడం వలన సమస్యకు సంపూర్ణ పరిష్కారం లభిస్తుంది.

# రసాభాసాగా అవగాహనా సదస్సులు

**రాజధాని ప్రతినిధి, రాయపూడి :** నవ్యాంధ్ర రాజధాని అమరావతిలోని మంగళగిరి, తాడేపల్లి, తుళ్లూరు మండలాల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరిగిన మాస్టర్‌ప్లాన్‌పై అవగాహనా సదస్సులన్నీ గందరగోళంగా ముగిసాయి. కృష్ణాయపాలెం, యర్రబాలెం, నిడమర్రు, పెనుమాక గ్రామాలలో అవగాహనా సదస్సులు జరిగాయి. ఈ సదస్సులలో ప్రజలందరూ ఏకతాటిపై నిలిచారు. అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నిడమర్రు గ్రామంలో రైతులు మాట్లాడుతూ తమ గ్రామం ల్యాండ్ పూలింగ్‌కు వ్యతిరేకమని పంచాయతీ పాలక వర్గం తీర్మానం చేసినప్పటికీ పూలింగ్ ఎందుకుజరిపారని అధికారులను ప్రశ్నించారు. తీర్మానాన్ని కాదనడమే కాకుండా గ్రామాన్ని ఖాళీ చేయించి రోడ్లు నిర్మాణం చేయడంపై వ్యతిరేకతను ప్రదర్శించారు. గ్రామ కంఠాల సమస్యను తక్షణమే పరిష్కరించాలన్నారు. దాదాపు వందేళ్ళ క్రితం నాటి గ్రామ కంఠాన్ని ఇప్పటి మాస్టర్ ప్లాన్ మ్యాప్‌లో చూపించకపోవడమేమిటని ప్రశ్నించారు. పూలింగ్‌కు భయపడి తాము భూములు ఇచ్చామని ఇష్ట పూర్వకంగా ఇవ్వలేదని చెప్పారు. భూములు ఇచ్చిన రైతులకు వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో ప్లాట్లు కేటాయించి కార్పొరేట్, విదేశీ సంస్థలకు మెరక ప్రాంతంలో ప్లాట్లు కేటాయించారని విమర్శించారు. పక్కనే ఉన్న బేతపూడి గ్రామాన్ని జరీబు భూమిగా ప్రకటించినప్పటికీ నిడమర్రును ఎందుకు ఆ పరిధిలోకి తీసుకోలేదని ప్రశ్నించారు. డిప్యూటి కమిషనర్ ప్రసన్న వెంకటేష్‌కు తమ అభ్యంతరాలను తెలిపారు. ఏ సదస్సులోనైనా సమస్యలను తెలియచేస్తే వాటిని రాసుకుంటున్నామని, పై అధికారులకు తెలియచేస్తామని చెబుతున్నారే తప్పా అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండెపూడి మణెమ్మ,ఎంపిటిసి సభ్యులు మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇక యర్రబాలెంలో జరిగిన అవగాహనా సదస్సుకు సిఆర్‌డిఏ కమిషనర్ హాజరు కాలేదు. దీంతో సదస్సు జరగనీయకుండా గ్రామస్తులు అడ్డుకున్నారు. గతంలో పొలాలు ఇచ్చామని, ఇప్పుడు రోడ్డు నిర్మాణాల కోసం ఇళ్ళను అడుగుతున్నారని, ఇకరేపు ఏమి అడుగుతారోనని వ్యంగ్యంగా తమ ఆవేదన వ్యక్తం చేశారు. అటు పొలాలు, ఇటు నివాసాలు కోల్పోయిన తాము రోడ్డు మీద నివసించాల్సిన పరిస్థితిని అధికారులు కల్పిస్తున్నారని అంటున్నారు. అలాంటి పరిస్థితిని కల్పించేందుకే రోడ్ల నిర్మాణం చేపడుతున్నారా? అని ప్రశ్నించారు. సదస్సుకు హాజరైన జాయింట్ కలెక్టర్ శ్రీధర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గ్రామ కంఠాల జోలికి రాబోమని చెప్పిన వారు ఇప్పుడు ఎందుకు మాట మారుస్తున్నారని జేసీని అడిగారు. దానికి ఆయన తాను అలా అనలేదని చెప్పడంతో.. అప్పట్లో ఆయన అన్న మాటల టేపును వినిపించారు. దీంతో జేసీ నివ్వెరబోయారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఆకుల జయసత్య తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాయ పాలెంలో జరిగిన అవగాహనా సదస్సులో కూడా గ్రామస్తులంతా అధికారులను అడ్డుకున్నారు. పెనుమాకలో జరిగిన సదస్సులో తమ భూముల్లో రోడ్లు వేయడాన్ని నిరసిస్తూ రైతులు అధికారులను అడ్డుకున్నారు. అయినప్పటికి వారికి నచ్చచెప్పి మాస్టర్‌ప్లాన్‌పై అవగాహన కల్పించేందుకు అధికారులు ప్రయత్నించారు. ప్లానింగ్ డైరెక్టర్ రాములు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మాస్టర్ ప్లాన్‌పై అవగాహన కల్పించారు. దీనిపై తమకు ఉన్న సందేహాలను రైతులు అధికారుల ఎదుట వ్యక్తం చేశారు. తమ భూములు మాస్టర్‌ప్లాన్‌లో లేకుండా చూడాలని పట్టుబట్టారు. దీనికి అధికారులు సానుకూలంగా స్పందించలేక పోయారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కళ్ళం పానకాల రెడ్డి, పెనుమాక సీఆర్‌డీఏ డిప్యూటి కలెక్టర్ చెన్న కేశవులు తదితరులు పాల్గొన్నారు.

కాగా ఎక్స్‌ప్రెస్ హైవే పేరుతో ఇళ్ళను తొలగిస్తే ఊరుకునేది లేదని, అవసరమైతే చావడానికైనా సిద్ధమని తుళ్ళూరు గ్రామస్తులు సీఆర్‌డీఏ అధికారులను హెచ్చరించారు. మాస్టర్ ప్లాన్‌పై నిర్వహించిన అవగాహనా సదస్సులో సీఆర్‌డిఏ ల్యాండ్స్ డైరెక్టర్ చెన్నకేశవులు, డిజైనింగ్ డైరెక్టర్ రాముడు పాల్గన్నారు. ఈ సందర్భంగా వీరిని గ్రామస్తులు హెచ్చరించారు. గ్రామ కంఠాలపై స్పష్టతనివ్వాలని కోరారు. రైతులకు ఏ ప్రాంతంలో ప్లాట్‌లు ఇస్తారో మాస్టర్ ప్లాన్‌లో తెలియచేయాలని డిమాండ్ చేశారు. ప్లాన్‌ను తెలుగులోకి అనువదించిన తరువాతే మంత్రులు, ఉన్నతాధికారుల సమక్షంలోనే సదస్సులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మండలంలోని మల్కాపురంలో కూడా అవగాహనా సదస్సును రైతులు అడ్డుకున్నారు. మందడంలో సీఆర్‌డిఏ కమిషనర్ శ్రీకాంత్, జెసి శ్రీధర్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్‌లోని 3,4 కమర్షియల్ విభాగాలలో సదుపాయాలు కల్పించేందుకు అవకాశమివ్వాలన్నారు.

రైతుల సమస్యలను పూర్తిగా వినని అధికారులు భూమి లేని పేదలు లేవనెత్తే అంశాలపై స్పందించడానికి వెనకాడుతున్నారు. సీఆర్‌డీఏ కమిషనర్, జె.సి.కారు వద్దకు వెళ్ళి మరీ సమస్యలు చెబుతున్నా వారు పట్టించుకోవడం లేదని మందడం ఉప సర్పంచ్ సంసోన ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో ఎట్టి పరిస్థితుల్లోనూ మార్పు చేసేది లేదని సీఆర్‌డీఏ కమిషన్ ఎన్. శ్రీకాంత్ తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో స్పష్టం చేశారు. పొలాలు వదులుకున్నాం.. ఇప్పుడు ఇళ్ళు వదులుకోమంటారా? మా అవయవాలను త్యాగం చేయమంటరా? అంటూ అధికారులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విశాఖలో కాఫీ ప్లాంట్

**రాజధానిప్రతినిధి, విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల వెల్లువ కొనసాగింది. విశాఖ జిల్లాలో కాఫీ ప్లాంట్, విశాక రాజమండ్రిలలో సోలార్ ఉత్పత్తి ప్లాంట్, విశాక, రాజమండ్రిలో సోలార్ ఉత్పత్తి ప్లాంట్ల, రూ. 2వేల కోట్లతో మెగా టెక్స్‌టైల్‌పార్కు, రిఫైనరీల ఏర్పాటుకు వివిధ సంస్థలు సంసిద్ధత వ్యక్తం చేశాయి. నవ్యాంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన ధ్యేయంగా సాగిన ఆయన స్విట్జర్‌లాండ్ యాత్ర విజయవంతం అయ్యింది. జ్యూరిచ్‌లో అడుగుపెట్టిన వెంటనే ఇన్వెస్టర్లతో వరుసగా భేటీ అయ్యారు. సౌరవిద్యుత్ రంగంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన మియర్ బర్గర్ ప్రతినిధిలతో భేటీ అయిన మియర్ బర్గర్ ప్రతినిధులతో భేటీ అయి ఎగుమతి ఆధారిత పరిశ్రమల వైపు ఆసక్తి ప్రదర్శించారు. రాష్ట్రంలోని సౌరరంగం విద్యుత్ రంగంలో గ్లోబల్ హబ్ ఏర్పాటుకు సంసిద్ధత తెలిపారు. విశాఖ, రాజమండ్రిలో సోలార్ ప్యానెల్ మ్యానిప్యాక్చరింగ్ కంపెనీ స్థాపనకు మియర్ బర్గర్ ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు. తమ ఉత్పత్తుల్లో 50 శాతం దేశీయ అవసరాలకు విక్రయిస్తామని కంపెనీ ప్రతిపాదించింది. బీహెచ్‌ఎంపీ పార్టనర్స్ గ్రూప్ మన రాష్ట్రంలో బయోటెక్, బయోమెడికల్ సైన్స్ డయాగ్నస్టిక్ మెడికల్ పరికరాల ఉత్పత్తి సంస్థల ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. అమెరికాలోనే ఈ సంస్థల ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. అమెరికాలోనే ఈ సంస్థ పెట్టుబడులు సగానికి పైగా ఉన్నాయి. ఈ గ్రూప్ ప్రధానంగా చైనా, ఐరోపాలపై దృష్టి కేంద్రీకరించింది. సోలార్ మాడ్యూల్స్ ప్లాంట్ ఏర్పాటుకు ప్లినమ్ ముందుకు వచ్చింది. రూ. 1352 కోట్లతో ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. ఫెర్జి ప్రతినిధులతో జరిగిన సమావేశంలో రూ. 2 వేల కోట్లతో మెగా టెక్స్‌టైల్ పార్కుకు ఆ సంస్థ అంగీకారం తెలిపింది. ఆహార శుద్ధి పరిశ్రమలు, సౌరవిద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ఇందాని గ్లోబల్ కంపెనీ సంసిద్ధత తెలుపగా, కాఫీ ప్లాంటు ఏర్పాటుకు ఎథికల్ కాఫీ కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది.

## ముఖ్యమంత్రి ఇంటి భద్రత
# మరింత కట్టుదిట్టం

### రూ. 40 లక్షలతో కృష్ణానదీతీరం వెంట ఫ్లోటింగ్ బారియర్ ఏర్పాటు

**రాజధానిప్రతినిధి, విజయవాడ :** కృష్ణానది తీరాన ఉండవల్లి సమీపంలోని కరకట్ట పక్కన ఉన్న సీఎం చంద్రబాబు నివాసానికి భద్రత మరింత కట్టుదిట్టం చేస్తున్నారు. గత ఐదారు నెలలుగా ముఖ్యమంత్రి పూర్తిస్థాయిలో అక్కడే ఉంటున్నారు. ఉదయం పూట టెలికాన్ఫరెన్స్‌లు సైతం ఇంటివద్దే నిర్వహిస్తుండగా, వివిధ శాఖాధికారులతో సమీక్షలు క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో పర్యటనలు చేసినా, ఢిల్లీ వెళ్లినా తిరిగిరాత్రికి మళ్లీ ఇంటికే చేరుకుంటారు. దీంతో పోలీస్‌శాఖ సీఎం ఇంటికి భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. సీఎం నివాసం వున్న మార్గంలో పలు ఆంక్షలు విధించారు. కరకట్టపై ద్విచక్రవాహనాలు మాత్రమే అనుమతిస్తున్నారు. అడుగుడునా పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. అయితే నివాసగృహం నదీతీరాన ఉండటంతో 'యూ' ఆకారంలో తీరం వెంబడి ఫ్లోటింగ్ బారియర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందుకోసం సుమారు రూ. 40 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేశారు. నదీతీరం వెంట కోస్టల్ బోట్లపై భద్రతా సిబ్బందిని నియమించారు. ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

తాజాగా ఫ్లోటింగ్ బారియర్ ఏర్పాటు చేయడం వల్ల నదీతీరం వెంట కూడా పూర్తి భద్రత కల్పించినట్లవుతుందని సీఎం సెక్యూరిటీ విభాగం అధికారులు భావిస్తున్నారు. ఈ ఫ్లోటింగ్ బారియర్ (తేలియాడే కంచె) వల్ల ఎవరైన బారియర్‌ను తాకేందుకు ప్రయత్నిస్తే అలారం మోగుతుంది. మెటల్‌తో రూపుదిద్దుకునే ఈ ఫ్లోటింగ్ బారియర్‌ను సీఎం నివాసానికి మూడు వైపులా కవర్ చేసేలా సుమారు 400 మీటర్ల పొడవునా యూ ఆకారంలో ఏర్పాటు చేశారు. అలాగే ప్రత్యేక రాడార్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తున్నారు.




# సంక్రాంతి 'ప్రత్యేక' బస్సుల ద్వారా

### ఆర్టీసీకీ రూ. 120కోట్లు ఆదాయం

### సోమవారం ఒక్కరోజే రూ. 20.27 కోట్లత సరికొత్త రికార్డు

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) కి ఈ సంక్రాంతి కలిసొచ్చింది. ఎన్నడూలేని రీతిలో ఆదాయం ఆర్జించి రికార్డుకెక్కింది. సెలవుల సందర్భంగా 10 రోజుల్లో రూ. 120కోట్లు ఆదాయం సంస్థ ప్రతిపాదించింది. సోమవారం ఒక్క రోజులో రూ. 20.25కోట్ల అత్యధిక ఆదాయం గడించి ఆర్టీసీ చరిత్ర సృష్టించింది. సంక్రాంతి సెలవులను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల ద్వారా సగటున రోజుకు రూ.12కోట్లు ఆదాయం సంపాదించినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు అక్కడ నుంచి పలు ప్రదేశాలకు ఈనెల 8 తేదీ నుంచి 18 వ తేదీవరకు పదిరోజుల పాటు 2,500 ప్రత్యేక బస్సుల ద్వారా ఈ ఆదాయం లభించినట్లు చెబుతున్నారు. రాష్ట్రంలోని 13 జిల్లా కేంద్రాలతోపాటు విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, తదితర ప్రధాన నగరాలు, పట్టణాల నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, షిర్డీవంటి దూర ప్రాంతాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను ఆర్టీసీ నడిపింది. ప్రత్యేక బస్సులు ఒక వైపు రద్దీగాను, మరోవైపు ఖాళీగాను నడపవలసి వస్తుందన్న కారణంగా చార్జీల్లో 50 శాతం అదనంగా వసూలు చేసిన విషయం తెలిసిందే... ఈ విధంగా ప్రత్యేక బస్సుల ద్వారా సంస్థ లాభాల బాటలో పరుగులు తీసినట్లయింది. ముఖ్యంగా పలు రీజియన్లలోని ఎక్స్‌ప్రెస్, డీలక్స్, లగ్జరీ సహా అన్ని బస్సులూ హైదరాబా దారిపట్టాయి. ఈ మార్గంలోనే వేలాది సంఖ్యలో బస్సులను ఆర్టీసీ నడిపింది. తెలంగాన ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ప్రయాణీకులకు ఇబ్బందులు కలుగకుండా ఆయా మార్గాల్లో బస్సులను ఏర్పాటు చేయడంతో అధికారులు సఫలీకృతులయ్యారు. చివరకు హైదరాబాద్, వరంగల్, విజయవాడ, వంటి మెట్రో సర్వీసులుగా నడిపిన సీఎన్‌జీ బస్సులుగా కూడా ప్రత్యేక బస్సులుగా హైదరాబాద్‌కు నడిపి రద్ధిని క్రమబద్దీకరించారు.

**విజయవాడ ఆర్టీసీకి రూ.2.61 కోట్ల ఆదాయం**

విజయవాడ రీజియన్‌లో సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక బస్సుల ద్వారా రూ. 2.61 కోట్ల ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. నగరం నుంచి హైదరాబాద్, బెంగళూరు, కడప, అనంతపురం, కర్నూలు, తాడిపత్రి, అమలాపురం, విశాఖపట్నం, తిరుపతి, చెన్నై, తదితర ప్రాంతాలకు రోజువారి బస్సులను అదనంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఒక్క హైదరాబాద్‌కే తిరుగు ప్రయాణం కోసం 832 సర్వీసులను నడిపిస్తుందని చెబుతున్నారు. కేవలం హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సులను నడపడం వల్ల సంస్థరూ. 1.75 కోట్లు ఆర్జించినట్లు అధికారులు తెలిపారు.




# ప్రసిద్ధ నృత్య కళాకారిణి మృణాళిని సారాభాయ్ కన్నుమూత



**అహ్మదాబాద్ :** ప్రసిద్ధ శాస్త్రీయ నృత్య కళాకారిణి, పద్మ విభూషన్ అవార్డు గ్రహీత మృణాళిని సారాభాయ్(97) ఇటీవల మరణించారు. డాక్టర్ విక్రమ్ సారాబాయ్ సతీమణి మృణాళిని. వయోభారంతో అస్వస్థతకు గురైన మృణాళిని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మృణాళిని కుమార్తె, ప్రముఖ నృత్య కళాకారిణి మల్లికా సారాభాయ్ ఆమె మృతి వార్తను ప్రపంచానికి వెల్లడించారు. ఫేస్ బుక్‌లో ఈ విషయాన్ని ఆమె పోస్ట్ చేశారు. చెన్నైలోని స్వామినాధన్ కుటుంబంలో జన్మించిన మృణాళిని శాస్త్రీయ నృత్యాలైన భరతనాట్యం, కధాకళితో ఎంతో ప్రాచుర్యం సంపాదించుకున్నారు. ఆమెకు పద్మశ్రీ, పద్మ భూషణ్‌లే కాకుండా పలు విశిష్ట పురస్కారాలు కూడా లభించాయి. ప్రముఖ కవి రవీంద్రనాథ్ ఠాగూర్ స్థాపించిన శాంతి నికేతన్‌లో మృణాళిని విద్యాభ్యాసం చేశారు. విక్రమ్ సారాభాయ్‌ను 1942లో ఆమె వివాహం చేసుకున్నారు. సారాభాయ్‌కు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు కార్తికేయ సారాభాయ్ సెంటర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్(సీఈఈ) వ్యవస్థాపకుడు. కుమార్తె మల్లికా సారాభాయ్ సామాజిక కార్యకర్త, నృత్య కళాకారిణి కూడా.

# ఆంధ్రాబ్యాంకులో రూపాయి నాణేల పంపిణీ

**రాజధాని ప్రతినిధి-ఏలూరు :** కరెన్సీ ట్రస్ట్‌మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ఆంధ్యాబ్యాంకు మెయిన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో రూపాయి నాణేల పంపిణీ కార్యక్రమం బుధవారం స్దానిక డిసిఎమ్ఎస్ కార్యాలయం ఆవరణలో ఆంధ్రాబ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ కె. భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటి ఎజిఎం భాస్కర్ మాట్లాడుతూ ప్రజలకు ద్రవ్య వినియోగ మారకంలో చిల్లర నాణేల కొరత లేకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో గత ఏడాది ఆగష్టు 15 వరకు రూ. 13 లక్షల రూపాయలు విలువైన నాణేలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. బుధవారం ఏలూరులో కరెన్సీ ట్రస్ట్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో రూ. 20 లక్షల రూపాయలు విలువైన నాణేలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రా బ్యాంకు మెయిన్ బ్రాంచ్ మేనేజర్ ఎం.వివిఎస్ నాయుడు, మాట్లాడుతూ వినియోగ దారులకు చిల్లర కొరత లేకుండా రూపాయినోట్లను తీసుకుని దానికి సరిపడా రూ. 1, 2, 10 రూపాయల నాణెములను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం.వై.సుబ్బా రావు, తాడేపల్లి గూడెం ట్రస్ట్ మేనేజర్ జె.చిన్న నాయక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



డిసిఎంఎస్ కార్యాలయంలో రూపాయ నాణేల పంపిణి

# భారం కానున్న ఉన్నత విద్య

### ఫీజులు పెంచాలని కాలేజీల డిమాండ్

**రాజధాని ప్రతినిధి, విజయవాడ:** రాష్ట్రంలో ఉన్నత విద్య ఇక మరింత ఖరీదుగా మారనుంది. ప్రైవేటు కాలేజీల్లో ఫీజులు ఆకాశాన్నంటున్నాయి. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, మెడికల్, ఫార్మసీ, బీఎల్, ఎంఎల్ , బీఈడీ ఎంబీఏ, ఎంసీఏ, ఎంటెక్, తదితర ఉన్నత విద్యాకోర్సుల ఫీజుల అధికం కానున్నాయి. గతంలో నిర్ణయించి ఫీజులను ద్రవ్యోల్బణం ప్రకారం 15 శాతం పెండాలని, అలాగే రానున్న మూడేళ్లకాలంలో ఖర్చులను దృష్టిలో ఉంచుకొని ఏటా 10 శాతం చొప్పున పెంచాలని ఏపీ ప్రవేశాలు, ఫీజుల నియంత్రణ మండలి ( ఏఎఫ్ఆర్సీ)కి ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ప్రతిపాదనలను అందచేశాయి. అంటే ద్రవ్యోల్బణం ప్రకారం 15 శాతం మేర ఫీజులు పెంచాలని యాజమాన్యాలు కోరుతున్నాయి. ప్రతిపాదనలపై మండలి కసరత్తు ప్రారంభించనుంది.

సుప్రీంకోర్టు ఉత్తర్వులను అనుసరించి 2012 నుంచి ఫీజుల నియంత్రణ ప్రక్రియకు ప్రత్యేక మండలిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 2013-14,2014-15, 2015-16 సంవత్సరాలకు కలిపి (ఒక బ్లాకుగా) ఫీజులను మండలి మూడేళ్ల క్రితం నిర్ణయించింది. అంతకుముందున్న ఫీజులను ద్రవ్యోల్బణాన్ని అనుసరించి 10 శాతం, భవిష్యత్తు అభివృద్ధి ప్రతిపాదనలను అనుసరించి ఏటా 5 శాతం చొప్పున 15 శాతం పెంచారు. రానున్న మూడేళ్లకాలానికి సంబంధించి ఈ ఫీజుల శాతాన్ని రెట్టింపు చేయాలని యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. ఏప్రిల్ ఆఖరు లేదా మే మొదటివారాని కల్లా ఫీజులపై తుది నిర్ణయం వెల్లడించే అవకాశముందని ఏఎఫ్ఆర్సీ వర్గాలు తెలిపాయి. న్యాయ వివాదాలు కొనసాగుతున్న లా, మెడిసిన్ కోర్సులు తప్ప మిగిలిన అన్ని విద్యాకోర్సులకు రానున్న మూడేళ్ల కాలానికి ఫీజులను ఏఎఫ్ఆర్సీ ప్రకటించనుంది.

# ఏపీఎస్ఆర్టీసీ భద్రతావారోత్సవాలు

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌రోడ్డు రవాణా సంస్థ(ఏపీఎస్ఆర్టీసీ) ఆధ్వర్యంలో బుధవారం నుంచి 27వ రోడ్డు భద్రతా వారోత్సవలు నిర్వహిస్తున్నట్లు సంస్థ ఎండీ ఎన్ సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26వ తేదీ వరకు అన్ని డిపోలలో ఈ వారోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై ప్రయాణీకులతోపాటు సిబ్బందికి అవగాహన కల్పించడానికి బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లను ముద్రించడంతోపాటు ముఖ్యకూడళ్లు, బస్సు స్టేషన్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో వీటిని ప్రదర్శించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. సిబ్బందికి ప్రత్యేక వైద్యశిబిరాలు, సురక్షిత డ్రైవింగ్‌పై శిక్షణ తరగతులను కూడా నిర్వహిస్తామని తెలిపారు. సురక్షిత డ్రైవింగ్‌పై సిబ్బంది ప్రోత్సహించేందుకు వివిధ స్థాయిల్లో పోటీలను కూడా జరపాలని నిర్ణయించామని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో ప్రథమ బహుమతిగా రూ. 12 వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 10 వేలు, తృతీయబహుమతిగా రూ. 8 వేలు, నాలుగు, ఐదవ స్థానాల్లో విజేతలకు రూ. 6 వేలు, 5 వేలు చొప్పున అందచేస్తామని తెలిపారు. అలాగే జోనల్ రిజియన్, డిపో స్థాయిల్లో కూడా పోటీలు నిర్వహించి విజేతలకు నగదు పురస్కారాలతోపాటు జ్ఞాపికలను బహూకరించడం జరుగుతుందని సాంబశివరాజు పేర్కొన్నారు.

# పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్

## (జనవరి 28 లజపతి రాయ్ 141వ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక వ్యాసం)



భారత దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించేందుకు జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన వారిలో లాలా లజపతిరాయ్ ఒకరు. దేశంలో కొన్ని పాఠశాలల ఏర్పాటులో ఆయన కృషి ఎంతో ఉంది. లాలా లజపతి రాయ్ భారత్‌కు చెందిన రచయిత, రాజకీయ నాయకుడు. పంజాబ్ రాష్ట్రం ఫిరోజ్‌పూర్ జిల్లా దుడికె గ్రామంలో జన్మించారు. ఆయన తండ్రి పర్షియా, ఉర్దూ భాషలలో గొప్ప పండితుడు. ఆయన పేరు మున్షి రాధా కృష్ణ అజాద్. తల్లి గులాబ్ దేవి. తల్లి అత్యంత మత విశ్వాసాలు కలిగిన సాంప్రదాయ కుటుంబానికి చెందిన వనిత. ఆమె పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించడానికి ఎంతో కృషి చేసింది. లజపతిరాయ్ తన ప్రాథమిక విద్యను తండ్రి పనిచేసిన పాఠశాలలోనే అభ్యసించారు. 1880వ సంవత్సరంలో లాహోర్‌లోని ప్రాథమిక పాఠశాలలో న్యాయ శాస్త్ర విద్యను అభ్యసించారు. కళాశాలలో చదువుతున్న సమయంలో ఆయనకు ఎంతోమంది దేశ భక్తులతోనూ, భావి స్వాతంత్ర్య పోరాట యోధులతోనూ పరిచయం ఏర్పడింది. ముఖ్యంగా లాల్ హన్స్ రాజ్, పండిట్ గురుదత్తులతో ఏర్పడిన పరిచయం ఆయనను స్వాతంత్రోద్యమం వైపు పురి కొల్పింది. ఆయన న్యాయ విద్య పూర్తి అయిన తరువాత హర్యానాలోని హిస్సార్‌లో న్యాయవాదిగా జీవనం ఆరంభించారు. దేశానికి సేవ చేయాలన్న ఆకాంక్ష చిన్న నాటి నుంచి ఆయనకు బలీయంగా ఉండేది. విదేశీ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించాలన్న తపన అతనితోపాటే పెరిగి పెద్దదయ్యింది. 1884లో తండ్రి రోహతాక్‌కు బదిలీ అయ్యారు. ఆయనతో పాటు లాలా లజపతిరాయ్ కూడా రోహ్‌తాక్ చేరుకున్నారు. జనవరి 28,1865న లజపతిరాయ్ జన్మించారు. 1928 నవంబరు 17న మరణించారు. భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటీష్ రాజ్‌కు వ్యతిరేకంగా పోరాడిన ధీరులలో ఒకడుగా చిరస్థాయిగా నిలచిపోయాడు. లజపతిరాయ్ పంజాబ్ నేషనల్ బ్యాంకు, లక్ష్మీ ఇన్సూరెన్స్ కంపెనీలను స్థాపించాడు. ఆయన ముందు చూపు కలిగిన జాతీయస్థాయి నాయకుడు. స్వాతంత్ర్య పోరాటంలో త్రిమూర్తులుగా పేర్కొనబడిన లాల్-పాల్-బాల్‌లో తొలి వ్యక్తి లజపతి రాయ్. స్వామీ దయానంద సరస్వతి ప్రభావంతో లాలా లజపతి రాయ్ ఆర్యసమాజ్ చేరారు. ఆర్థికపరంగా డబ్బు కోసం పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను ప్రారంబించారు. విద్యా వ్యాప్తి కోసం దయానంద్ ఆంగ్లో వేదిక్(డిఎవి) పాఠశాలలను ప్రారంభించారు. వృత్తి రీత్యా న్యాయవాదే అయినా ప్రజా జీవితంలోకి కూడా ఆయన ప్రవేశించారు. 1885లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన దగ్గరనుంచి ఆ పార్టీలో సభ్యుడిగా తన ప్రసంగాలతో ప్రజలను స్వాతంత్ర్య పోరాటం వైపు తీసుకురాగలిగారు. కాంగ్రెస్ అంటే లజపతిరాయ్, గోపాలకృష్ణ గోఖలే అన్నట్లుగా ఉన్నారు. ఒక రకంగా ఆ పార్టీలో మితవాద వర్గానికి ప్రతినిధులయ్యారు. లాలా లజపతిరాయ్ తన రాజకీయ జీవితంలో పలుమార్లు జైలుకు వెళ్ళారు. గాంధీరాకతో తర్వాతి తరం వచ్చిందని ఆయనకు నాయకత్వం అందించిన తన వంతు ఉద్యమాన్ని ఎప్పటిలానే కొనసాగించారు. గాంధీజికి గురువుగా, స్ఫూర్తిగా నిలుస్తూనే గాంధీజీ ఇచ్చిన పిలుపునకు స్పందించి ఉద్యమించేవారు లాలా లజపతిరాయ్. సైమన్ కమిషన్ బహిష్కరణ పిలుపునకు ఆయన అదేవిధంగా స్పందించారు. అక్టోబర్ 30,1929న సైమన్ కమిషన్ లాహోర్ వచ్చింది. ఒక ప్రత్యేక రైలులో మధ్యాహ్నానికి కమిషన్ సభ్యులంతా లాహోర్‌కి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించాలనుకున్నారు. సైమన్ కమిషన్ బహిష్కరణకు కాంగ్రెస్ పార్టీ అంతకుముందే పిలుపునిచ్చింది. కాబట్టి సైమన్ వ్యతిరేక ప్రదర్శనలు బంబాయి, మద్రాసుల్లో జరిగాయి. లాహోర్‌లో ప్రముఖ నాయకుడు అయినప్పటికీ ఆ నిరసన ప్రదర్శనల్లో పాల్గొనాలని లాలా లజపతిరాయ్ అనుకోలేదు. అయితే మదన్ మోహన్ మాలవ్యా వంటి ఇతర నాయకులు స్వయంగా వచ్చి లాలా లజపతిరాయ్‌ని ఒప్పించారు. అంత పెద్ద నిరసన చూపకపోతే తప్పుడు సంకేతం పంపించినట్టువుతుందన్న వారి వాదనతో అంగీకరించి, ఆ ప్రదర్శనలో పాల్గొనటంతోనే లాలా లజపతిరాయ్ చివరి రోజులు మొదలయ్యాయి. ఆ ప్రదర్శన నాటికి లజపతిరాయ్ వయసు 64 ఏళ్ళు. చేతిలో కర్రపట్టుకుని నడుస్తుండేవారు. అయినా ప్రదర్శనలో ముందు నిలిచేందుకు అంగీకరించారు. లాహోర్‌లోని మునిసిపల్ గార్డెన్స్ నుండి ప్రారంభమైన ఆ ఊరేగింపు ఎండలోనే రైలు స్టేన్‌వైపు సాగింది. మాలవ్యాతో సహా మిగిలిన నాయకులు చేయి కలిపి అడుగులు వేస్తుంటే సైమన్ గోబ్యాక్ నినాదంతో వందలాది మంది సామాన్యులు ఆ ఊరేగింపులో చేరారు. రైలు స్టేషన్‌కు 200 గజాల దూరంలో మూల్‌చంద్ దేవాలయం దగ్గ నిరసనకారులను పోలీసులు నిలిపివేశారు. ముళ్ళ కంచెలు అడ్డంగా పెట్టారు. అవతలివైపు గుర్రాలపై పోలీసు అధికారులు, లాఠీలు ధరించిన ఇతర కానిస్టేబుల్స్ సిద్ధంగా ఉన్నారు. లాలా లజపతిరాయ్ చేతికర్ర తప్పించి మరే ఆయుధం నిరసనకారుల దగ్గర లేదు. నినాదాలు మాత్రం ఆకాశాన్ని అంటుతున్నాయి. భారతీయుల నిరసనలను ఏ మాత్రం సహించని బ్రిటీష్ అధికారులు లాఠీలతో విరుచుకుపడ్డారు. శాంతియుతంగా నిరసన తెలియచేస్తున్న నాయకుల మీద నేరుగా లాఠీ లేచింది. బ్రిటీష్ అధికారి లాఠీనేరుగా లాలా లజపతిరాయ్ ఛాతీమీద పడింది. తలకు దెబ్బ తగిలింది. వరసగా లాఠీ దెబ్బలు తగులుతున్నా లాలా లజపతిరాయ్ తన మీద దాడి చేసిన బ్రిటీష్ పోలీస్‌ను వేలెత్తి చూపించి నీ పేరిమిటో చెప్పు అని అరిచారు. ఆయన గొంతుకకు భయపడి ఆ పోలీసు అక్కడి నుండి తప్పుకున్నారు. ఒక నాయకుడి చేతిమీద లాఠీ తగిలి రక్తం చిందింది. తమ నాయకుల మీద లాఠీ ప్రయోగం జరిగిందని తెలుసుకున్న జనం రెచ్చి పోయారు. లాలా లజపతిరాయ్‌ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆయనకు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినా లెక్క చేయక ఆ సాయంత్రం నిరసనకారులను ఉద్దేశించి ప్రసంగించేందుకు వెళ్ళారు. ఆయన మాటంటే లాహోర్ ప్రజలకు వేదం. తన మీద లాఠీ దెబ్బ పడిందని ఒక్కమాట ఆయన చెప్పి ఉంటే నిరసనకారులు లాహోర్‌లో రక్తం పారించి ఉండేవారు. కాని ఆయన నిరసనకారుల కోపాన్ని చల్లార్చారు. నామీద పడిన ఆ లాఠీ దెబ్బలన్నీ బ్రిటీష్ పాలన శవపేటికలో మేకులు దించేవే. మన అహింసా ఉద్యమం ఇలాగే నిర్విఘ్నంగా కొనసాగాలి. నాచేతి కర్రను ఆయుధంగా భావించే పిరికి పందలు బ్రిటీష్ ఆవారు అని బ్రిటీష్ అధికారులకు ఉత్తరం రాశారు. లాలా లజపతిరాయ్‌కి గాయాలు బయటకు కనిపించకపోయినా లోపల మాత్రం బాగా తగిలాయి. కాని వాటిని పట్టించుకోకుండా నవంబర్ 4న ఢిల్లీలో అఖిల బారత కాంగ్రెస్ సమావేశానికి వెళ్ళారు. కాని ఆ సమావేశంలో పాల్గొనేందుకు శరీరం సహించనందుకు సమావేశపు అన్ని రోజులు ఉండక లాహోర్‌కి వచ్చారు. లాఠీ దెబ్బల తర్వాత లాలా లజపతిరాయ్ ఏదో తెలియని వేదన బాధిస్తోందని తోటివారితో అనేవారు. అంతర్గత గాయాల ప్రభావాన ఆయనకు జ్వరం వచ్చింది. ఇన్‌ఫ్లూయంజా సోకి బహిరంగ సభకు వెళ్ళి ప్రసంగం చేయలేకపోయారు. తన ప్రజలతో తాను మాట్లాడలేని పరిస్థితి తన డిప్రెషన్‌కు కారణమైంది. తనకు తగిలిన లాఠీ దెబ్బలు తీవ్రమైనవి కాదని లజపతిరాయ్ భావించారు. కాని ఆ లాఠీ ఆయన గుండె ప్రాంతంలో తగిలింది. ఆ ప్రాంతం బాగా కమిలిపోయింది. మరో మూడు నాలుగు లాఠీ దెబ్బలు ఆయనకు తగిలాయి. బహుశా అవి అంతర్గత రక్త స్రావాన్ని కలిగించి ఉండవచ్చు. అందుకే ఆయనకు తెలియని నీరసం ఆవహించింది. ఢిల్లీ నుండి వెనక్కి వచ్చిన తర్వాత కూడా లజపతిరాయ్ తన రాజకీయ వ్యవహారాలను పర్యవేక్షిస్తూనే వచ్చారు. పత్రికా ప్రకటనలను తయారుచేసి పంపిస్తున్నారు. లా వారం రోజులు గడిచింది. లాఠీ దెబ్బ తిన్నారని డిప్రెషన్‌కి వెళుతున్నారనే వైద్యులు భావించారు. స్నేహితులతో ఉల్లాసంగా గడపమని సలహా ఇచ్చారు. అయితే కూర్చుంటే వెన్ను నొప్పి వస్తున్నది. నాడీ సంబంధిత ఇబ్బందులు ఏర్పడ్డాయేమోనన్న అనుమానం ఆయన వ్యక్తిగత వైద్యుడు ధర్మవీర్‌కు కలిగింది. జ్వరం తగ్గుముఖం పట్టక పోవడం, తలనొప్పి వంటి ఇతర ఇబ్బందులేవీ చెప్పకపోవడంతో ఆరోగ్యం కుదుటపడిందనుకున్నారు. శారీరకంగా అనవసరపు శ్రమ తీసుకుంటున్నాడని దానిన తగ్గించుకుంటే సరిపోతుందని భావించారు. నవంబర్ 16న తన రాజకీయ మిత్రలతో మాట్లాడి ఒకింత నీరసంతోనే రాత్రి నిద్రకు ఉపక్రమించారు. కాని మరుసటి రోజు లేవాల్సిన సమయానికి ఆయన లేవలేదు. భార్య, పిల్లలంతా ఆదుర్దాగా వైద్యుడికి కబురు పంపి ఆశగా ఎదురుచూశారు. కాని వారి ఆశలు ఫలించలేదు. ఆ రాత్రి నిద్రలోనే ప్రాణం పోయిందని ధ్రువీకరించారు. బ్రిటీష్ పోలీసుల జులుం వల్ల ఒక మహానాయకుడి జీవితం ముగిసింది. అయితే ఆ తప్పును అంగీకరించగలిగిన సాహసం బ్రిటీష్ పాలకులు చేయలేదు. తప్పు తమ పోలీసులది కాదని చట్టం ధిక్కరించినవారి మీద ప్రపంచంలోని పోలీసులు ఎవరైనా ఎలా ప్రవర్తిస్తారో అలాగే లాలా లజపతిరాయ్‌పై వ్యవహరించారని చెబుతూ నివేదికను సమర్పించి చేతులు దులుపుకున్నారు. అదీ బ్రిటష్ వారు మన జాతీయ నాయకులకిచ్చిన మర్యాద.

## ఆటో ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

**రాజధాని ప్రతినిధి, తాడేపల్లి :** తాడేపల్లి-మంగళగిరి రోడ్డు మార్గంలో శుక్రవారం మధ్యాహ్నం ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న వాహనదారుడిని ఎదురుగా అతివేగంగా వస్తున్న గుర్తుతెలియని ఆటో ఢీకొనడంతో అతడికి తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే సమీపంలో ఉన్న స్థానికులు 108కి సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న సిబ్బంది బాధితుడిని మంగళగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదానికి గురైన యువకుడు

## రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరు మృతి

**రాజధాని ప్రతినిధి, గోరంట్ల :** అమరావతి -గుంటూరు రహదారి మరోసారి రక్త మోడింది. ఈ రహదారి వెడల్పు చేయకపోవడంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. చాలామంది ప్రయాణికులు ప్రాణాలు విడిచారు. తాజాగా లాం - గోరంట్ల మధ్య లాంఫాం సమీపంలో గురువారం రాత్రి టాటా ఏస్ వాహనాన్ని క్రాస్‌చేయబోయి ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని మరో బైక్ ఢీకొంది. ఈ ప్రమాదంలో రెండు వాహనాలను నడుపుతున్న ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పోలీసుల కథనం ప్రకారం రాయపూడి గ్రామానికి చెందిన పఠాన్ మహబూబ్‌సుభాని (17) గుంటూరుకు పని మీద వెళుతున్నాడు. గుంటూరు నుంచి పని ముగించుకుని లేమల్లెకు తిరిగి వెళుతున్న ఐజయ(45) గ్లామర్‌వాహనంపై వెళుతున్నాడు. ఈ రెండు వాహనాలు ఎదురెదురుగా రావడంతో ఢీకొని ఇద్దరూ మృతి చెందారు. సమచారం తెలుసుకున్న ఇరు కుటుంబాలు విషాదంలో మునిగిపోయాయి. తండ్రి ఖాసీం ఖాన్ (కాలే)కి సుభాని ఒక్కడే మగ సంతానం. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో ఖాసీం ఖాన్ తీవ్రంగా విలపించాడు. రెండు వాహ నాలు కూడా నుజ్జునుజ్జు అయ్యాయి. బాధితుల కుటుంబాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మీరా సాహెబ్ తెలిపారు.



ఐజయ



మహబూబ్ సుభాని

# నాలుగో వన్డేలో ఆసీస్ విజయం

### కొనసాగుతున్న భారత్ పరాజయాల పరంపర




**కాన్‌బెర్రా :** ఆస్ట్రేలియాపై నాలుగో వన్డేలో టీమిండియా ఓటమిపాలైంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను ఇప్పటికే 3-0తో కోల్పోయిన భారత్ నాలుగో వన్డేలో విజయానికి సమీపంలోకి వెళ్లి అంతలోనే చేజార్చుకుంది. శిఖర్‌ధావన్, విరాట్ కోహ్లిలు చెరొక సెంచరీతో భారీ లక్ష్యాన్ని చేధించినా లోయర్ ఆర్డర్ వేగంగా వికెట్లు పారేసుకోవడంతో ఇండియా మ్యాచ్‌ను కంగారూలకు సమర్పించుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఆసీస్ జట్టు భారత బౌలింగ్ పరిమితులను మరోసారి సొమ్ము చేసుకుంది. స్టీవెన్ స్మిత్ టాస్ గెలిచి బ్యాటింగ్‌ను ఎంచుకున్నాడు. వార్నర్, ఫించ్ శుభారంభాన్ని అందించారు. ఫించ్ 107 పరుగులు (107 బంతుల్లో 9 ఫోర్లు, రెండు సిక్స్‌లు), వార్నర్ 93 పరుగుల( 92 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్స్)తో చెలరేగారు. 20 ఓవర్లట ఆసీస్ స్కోరు 125 ఉండగా, వార్నర్ 76, ఫించ్ 45 వద్ద ఉన్నారు. 30వ ఓవర్లలో వార్నర్‌ను ఇషాంత్ ఔట్ చేశాడు. అప్పుడు స్కోరు 187కు చేరింది. తరువాత ఫించ్ విజృంభించి వన్డేల్లో ఏడో సెంచరీ పూర్తి చేసి 38వ ఓవర్లో జట్టు స్కోరు 221 వద్ద నిష్క్రమించాడు. మిచెల్ మార్ష్ 33 పరుగులు, స్మిత్ 29 బంతుల్లో 51 పరుగులు చేశారు. అనంతరం వచ్చిన మాక్స్‌వెల్ 20 బంతుల్లో 41 పరుగులు సాధించడంతో ఎనిమిది వికెట్లు నష్టానికి నిర్ణీత 50 ఓవర్లలో 348 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇషాంత్ 77 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు, ఉమేష్ యాదవ్ 67 పరుగులకు మూడు వికెట్లు సాధించగా, భువనేశ్వర్ కుమార్ 69 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీసుకోలేకపోయాడు.

అనంతరం భారీ లక్ష్యాన్ని చేధించే క్రమంలో భారత ఓపెనర్లు ధాటిగా బ్యాటింగ్ చేశారు. ఓపెనర్ రోహిత్ శర్మ 25 బంతుల్లో 41 పరుగులు (రెండు ఫోర్లు, మూడు సిక్స్‌లు) సాధించగా, ధావన్ దూకుడుగా ఆడాడు. ఎనిమిదో ఓవర్ చివరిలో రోహిత్ నిష్క్రమించాడు. తరువాత వచ్చిన విరాట్ కోహ్లి ముచ్చటైన షాట్లతో ఆకట్టుకున్నాడు. 34 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. కోహ్లి, ధావన్ ఇద్దరూ పోటీపడి బౌండరీలు కొట్టడంతో ధావన్ 92 బంతుల్లో, కోహ్లి 84 బంతుల్లో సెంచరీలు పూర్తి చేశారు. 37వ ఓవర్లో 274-1తో భారత్ బలంగా ఉంది. 38వ ఓవర్లో హేస్టింగ్స్ రెండు వికెట్లు కూల్చి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. రహానేకు గాయం కావడంతో ముందుగా బ్యాటింగ్‌కు వచ్చిన ధోనీ పరుగులు ఏమీ చేయకుండానే ఔటయ్యాడు. హేస్టింగ్స్ వేసిన లెగ్‌కటర్‌కు ధోనీ దొరికిపోయాడు. 40వ ఓవర్లో రిచర్ట్‌సన్ వేసిన బంతిని స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి కోహ్లి వెనుదిరిగాడు. తరువాత వచ్చిన బ్యాట్స్‌మన్‌పై ఒత్తిడి పెరగడంతో చకచకా పెవిలియన్ బాట పట్టారు. రహానే (2)ను రిచర్డ్‌సన్, గుర్‌కీరత్ (5)ను లియాన్ ఔట్ చేశారు. రన్‌రేటు పెరుగుతూ ఉంటే వికెట్లు పడిపోతూ ఉన్నాయి. జడేజా 24తో నాటౌట్‌గా క్రీజ్‌లో మిగిలాడు. దీంతో భారత్ 323 పరుగులకు చేతులెత్తేసింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆసీస్ 4-0తో ఉంది. ఓటమికి ధోనీ నైతిక బాధ్యత వహిస్తున్నట్లు మ్యాచ్ అనంతరం తెలిపాడు.

## ఎట్టకేలకు భారత్ విజయం

**సిడ్నీ:** ఎట్టకేలకు టీమ్ ఇండియా గెలిచింది. అంతకు ముందు మాచ్‌లలో భారీ స్కోరు చెసినా గెలవని భారత్, చివరిదైన వన్‌డేలో సమిష్టిగా పోరాడి విజయం సాధించింది. శనివారం సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన ఆఖరి వన్‌డేలో భారత్ 6 వికెట్ల తేడాతో గెలిచి పరువు కాపాడుకుంది. ఆసిస్ విసిరిన 331 పరుగుల లక్ష్యాన్ని భారత్ ఏమాత్రం భయపడకుండా చేధించింది. టోర్నిలో తొలి విజయాన్ని రుచి చూసింది. టీమ్ ఇండియా ఆటగాళ్ళు సికర్ దావన్ 78, రోహిత్ శర్మ 99, మనీష్ పాండే 104 పరుగులు తీసి జట్టు విజయానికి తోడ్పడ్డారు.



ఆనందంలో టీమ్ ఇండియా ఆటగాళ్ళు

## యువరాజ్ రికార్డు గేల్ సమం



**ఢిల్లీ :** టీ 20ల్లో 12 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన యువరాజ్ రికార్డును వెస్టిండిస్ క్రికెటర్ క్రిస్ గేల్ సమం చేశాడు. బిగ్ బాష్ లీగ్‌లో గేల్ ఈ ఘనత సాధించాడు. కాగా, గేల్ ఏబీ డివిలియర్స్ 10 బంతుల్లో కొట్టి రికార్డు సృష్టించాలని యువరాజ్ సింగ్ ఆకాంక్షించాడు. గేల్ 12 బంతుల్లో అర్ధసెంచరీ చేసి తన రికార్డును సమం చేసినా.. అతను 10 బంతుల్లోనే ఆ రికార్డు సాధిస్తే బాగుండేదని పేర్కొన్నాడు. గేల్ లేదా డివిలియర్స్ ఈ సారి 10 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేయాలి అని ట్వీట్ చేశాడు. 2007 టీ 20 ప్రపంచకప్‌లో యువీ ఇంగ్లాండ్‌పై ఒకే ఓవర్లో ఆరు సిక్స్‌లు బాదడమే కాక 12 బంతుల్లో అర్ధసెంచరీ చేసిన సంగతి తెలిసిందే.

## మాజీ క్రికెటర్లపై గేల్ ఎదురుదాడి



**మెల్‌బోర్న్ :** క్రిస్ గేల్ చెలరేగిపోయాడు. ఎప్పటిలా మైదానంలో మాత్రమే కాదు.. సోషల్ మీడియోలో తన విమర్శకులపై అతడు మండిపడ్డాడు. బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్) సందర్భంగా టీవీ ప్రజెంటర్‌తో అనుచితంగా మాట్లాడడంపై వివాదం రేగిన నేపథ్యంలో తనకు అండగా నిలవని ప్రస్తుత, మాజీ క్రికెటర్లపై గేల్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తాడు. బిగ్‌బాష్ సహా లీగ్‌లన్నీ తన వల్లే వచ్చాయని గేల్ అన్నాడు. గేల్ ఈ సీజన్ బీబీఎల్‌లో తన చివరి మ్యాచ్‌లో కేవలం 12 బంతుల్లోనే అర్ధశతకం సాధించిన సంగతి తెలిసిందే. నన్ను ద్వేషించే వారికి మరీ మరీ కృతజ్ఞతలు. నా ముందు చిరునవ్వు నవ్వే చాలామంది ప్రస్తుత, మాజీ క్రికెటరులు ఆ ఇంటర్వ్యూపై గొడవ జరుగుతున్నప్పుడు బహిరంగంగా నాకు మద్దతుగా నిలవాల్సిందన్నాడు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో లీగ్‌లు తన వల్లే వచ్చాయని, అందులో బిగ్‌బాష్ కూడా ఒకటని తెలిపాడు.

## ఆస్ట్రేలియా ఓపెన్‌లో తొలి రౌండ్‌లోనే నాదల్ ఓటమి



**మెల్‌బోర్న్ :** ఆస్ట్రేలియా ఓపెన్‌లో పెను సంచలనం నమోదైంది. స్పెయిన్ ఆటగాడు నాదల తొలి రౌండ్లోనే ఓడిపోయాడు. స్పెయిన్‌కే చెందిన ఫెర్నాండో వెర్డోస్కో అనూహ్యంగా నాదల్‌ను కంగుతినిపించాడు. మంగళవారం టోర్నీ రెండో పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో ఐదో సీడ్ నాదల్ 6-7, (6-8), 6-4, 6-3, 6-7, 4-7, 2-6తో వెర్డాస్కో చేతిలో పరాజయం చవిచూశాడు. తొలి రెండు సెట్లు వెర్డాస్కో గెలుపొందగా, నాదల్ తేరుకుని తరువాత సెట్‌ను గెలుచుకున్నాడు. మరల వెర్డాస్కో వరుసగా రెండు సెట్లు గెలిచి నాదల్‌పై పైచేయి సాధించాడు. ఒక గ్రాండ్ స్లామ్ టోర్నీలో తొలి రౌండ్లో ఓడిపోవడం నాదల్‌కు ఇది రెండోసారి మాత్రమే.

## స్ట్రైక్ రేట్‌పై దృష్టి : ద్రావిడ్



**ముంబై :** తాను ఎక్కువగా స్ట్రైక్ రొటేషన్‌పై దృష్టి సారిస్తున్నట్లు అండర్ 19 జట్టు కోచ్ రాహుల్ ద్రావిడ్ తెలిపాడు. దీని వల్ల వారిపై ఒత్తిడి తగ్గుతుందన్నాడు. ఈ అంశంపై ఆటగాళ్లతో చాలా సేపు చర్చించానన్నాడు. బంగ్లాదేశ్‌లో ఈ నెల 27న ఆరంభమయ్యే అండర్-19 ప్రపంచ కప్ కోసం మంగళవారం భారత జట్టు బయలుదేరింది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరులతో సమావేశంలో ద్రావిడ్ మాట్లాడుతూ కుర్రాళ్లంతా భారీ షాట్లు ఆడగలరని, భారీ షాట్లు ఆడడం సాధన చేసే తరంలో వారున్నారన్నాడు. వారు కొట్టే కొన్ని సిక్సర్లు మతిపోగుతున్నాయని తెలిపాడు. గత కొన్ని నెలలుగా తాము మంచి పిచ్‌లపై ఆడామని, కానీ ప్రపంచకప్ సందర్భంగా 300 పరుగులు చేయగలిగే పిచ్‌లు లభించకపోవచ్చని అన్నాడు. అయితే 240-250 స్కోర్లు నమోదు కావచ్చని, వాళ్లు స్ట్రైక్ రొటేట్ చేయడం నేర్చుకోవాలని సలహా ఇచ్చాడు.

## కోహ్లిని అధిగమించిన ధావన్

**కాన్‌బెర్రా :** కాన్‌బెర్రాలో బుధవారం ఆసీస్‌తో జరిగిన నాల్గో వన్డేలో టీమిండియా బ్యాట్స్‌మన్ శిఖర్ ధావన్ వన్డేల్లో మూడు వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. అతి తక్కువ ఇన్నింగ్స్ లలో ఈ ఫీట్ సాధించిన భారత ఆటగాడిగా రికార్డు నమోదు చేశాడు. విరాట్ కోహ్లీ(75 ఇన్నింగ్స్)లో ఈ ఘనత సాధించగా ఇందుకు ధావన్ 72 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. బుధవారం ఆసీస్‌తో జరిగిన వన్డే మ్యాచ్ లో 25 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి పాలైంది. 349 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్ 49.2 ఓవర్లలో 323 పరుగులకు ఆలౌట్ అయింది. అయితే, ఈ మ్యాచ్ ఓడినప్పటికీ భారత జట్టుతో పాటు ఆటగాళ్లు కొన్ని రికార్డులు నమోదు చేసుకున్నారు.

## హెల్మెట్ ధరించిన అంపైర్

**కాన్‌బెర్రా :** బౌలర్ల ధాటికి మాత్రమే ఇన్ని రోజులు బ్యాట్స్‌మెన్‌లు హెల్మెట్ ధరించేవారు. కానీ బ్యాట్స్‌మెన్‌ల దూకుడుకు ఇప్పుడు అంపైర్‌లు కూడా హెల్మెట్ లు ధరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆస్ట్రేలియా, భారత్ ల మధ్య జరుగుతున్న నాలుగో వన్డే ఇందుకు వేదికైంది. మ్యాచ్ ఆరో ఓవర్లో ఫించ్ కోట్టిన షాట్ కు అంపైర్ రిచర్డ్స్ కాలికి గాయమైంది. దీంతో చికిత్స కోసం గ్రౌండ్‌ను వదిలి వెళ్లాల్సి వచ్చింది. దీంతో అప్పటి వరకు మామూలుగానే ఉన్న జాన్ వార్డ్ ముందుస్తు రక్షణ చర్యల్లో భాగంగా హెల్మెట్ ధరించి అంపైరింగ్‌కు వచ్చారు. ఇదివరకే భారత్‌లో దేశవాలి క్రికెట్ సందర్భంగా అంపైరింగ్ చేస్తున్న సమయంలో జాన్ వార్డ్ తలకు బాల్ తగిలి ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ క్రికెట్‌లో ఓ అంపైర్ హెల్మెట్ ధరించి మైదానంలోకి అడుగుపెట్టడం ఇదే తొలిసారి కావడం విశేషం.

# ఆపద మొక్కుల తల్లి లోవ తలుపులమ్మ



శ్రీ తలుపులమ్మతల్లి

**రాజధాని ప్రతినిధి, అన్నవరం(లోవ) :** జగదేకమాత లలితాంబికా దేవి యొక్క మరొక అవతారంగా కొనయాడబడుతున్న శ్రీ తలుతమ్మతల్లి అమ్మవారు ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి జిల్లా, తుని మండలం, లోవ గ్రామంలో అవతరించి భక్తుల కోర్కెలు తీర్చే అమ్మగా నిత్య పూజలు అందుకుంటోంది. దుష్ట శిక్షణా, దీన జనరక్షణకు శ్రీ తలుపులమ్మతల్లి అమ్మవారు లోవ గ్రామంలో దుర్గమ్మగా, ఆదిపరాశక్తిగా అవతరించి నిరంతరం సంచారం చేస్తున్నారని స్థల పురాణం ద్వారా తెలుస్తుంది. ఇక్కడ అమ్మవారిని దర్శించి మెక్కుబడులను చెల్లించుకుంటే తలచిన కోర్కెలు నెరవేరుతాయనే నమ్మకంతో వివిధ ప్రాంతాల నుంచి ప్రతీ రోజూ వేల సంఖ్యల్లో భక్తులు లోవకు వస్తుంటారు. ఇక్కడ కొండపై నుంచి నిరంతరం ప్రవహిస్తున్న పాతాళగంగను, కమనీయమైన ఆలయ దృశ్యాలను చూసినవారెవరైనా భక్తి పరవశ్వానికి లోనుకావలసిందే. ఆలయ చరిత్ర ఇదని కృతాయుగంతో అగస్త్య మహారుషి జగజ్జనని అమ్మవారిని ఈ ప్రాంతంలో పూజించినట్లు ఆలయ వేదాంత పండితులు త్రిపాటి శేషాంకు తెలిపారు.

**స్వరూపాన్ని పెంచుకున్న మేరు పర్వతం..**

కృతాయుగంలో ధీరుడైన మేరుపర్వతం తన స్వరూపాన్ని పెంచుకుంటూ పోతున్నాడని, ఈ విపరీత మేరుపర్వతం సూర్య భగవానిని రథమర్గానికి కూడా అడ్డుతగిలే పరిస్థితి ఏర్పడిందని, నిష్టాగరిష్టులైన మహర్షులు, దేవతలు ఈ పరిస్థితిని గమనించి ఆలస్యం చేస్తే కాల గమనం ఆగిపోతుందని ఆందోళన చెందారని అన్నారు. మేరువుకి అగస్త్య మహాముని అంటే గౌరవ మర్యాదలు ఉన్నాయని తెలుసుకొని, రుషీశ్వరులు అగస్త్యుని ఆశ్రయించి, మేరువు స్వరూపంను తగ్గించాలని మొరపెట్టుకున్నారు. తన శక్తి మేరకు ప్రయత్నిస్తానిన అగస్త్యుడు బయలుదేరి మేరుపర్వత ప్రాంతానికి చేరుకున్నాడు. అగస్త్యుడిని చూసి మేరువు శిరసు వంచి నమస్కరించాడు. భక్తా నేను దక్షిణ భారతదేశ యాత్రలకు వెలుచున్నానని తిరిగి వచ్చే వరకూ శిరస్సు వంచి అలాగే ఉండగలవా అని అగస్త్యుడు అడుగగా తమ ఆజ్ఞకు శిరోధార్యము అంటూ మేరువు అంగీకరించాడు. అతని పై నుంచి నడుచుకుంటూ వెళ్లి అగస్త్యుడు యాత్ర ప్రారంభించాడు. మార్గశిర బహుళ అమావాస్య నాడు సాయంత్రం వేళా ఒక కీకారణ్యం నుంచి ప్రయాణం చేస్తున్నాడు. కొద్ది సమయంలో సూర్యాస్తమయం అవుతుంది. సంధ్యా వందనం కోసం అగస్త్యుడు అర్ఘ్యం సమర్పించాలని పరిసరాలను పరిశీలించాడు. ఒక చుక్క నీరు గాని, ఏరు గాని అక్కడ కనిపించలేదు. వెంటనే పాతాళగంగను అగస్త్యుడు ప్రార్థించాడు. మహాముని ప్రార్ధన మేరకు పాతళగంగ పర్వత శిఖరాల మీదుగా పైకి పెల్లుబికి ఒక లోయ గుండా ప్రవహించింది. దానితో సంధ్యా వంతనాన్ని పూర్తి చేసి అర్ఘ్యం సమర్పించాడు. ఇంతలోనే కటిక చీకటి అలుముకుంది. ఆ రాత్రి అక్కడే బస చేసి ఉదయంలేని తిరిగి యాత్ర ప్రారంభించాలని సంకల్పించారు. అలసిన అగస్త్యుడికి ఆకలితో పాటూ నిద్ర ముంచుకు వచ్చింది. ఒక చెట్టుకింద ఉన్న బండరాయిపై విశ్రమించి పైకి చూశాడు. చెట్లు మెదట్లో ఆకులతో వేలాడుతున్న తీగ కనిపించింది. అది ఏమిటో అని అగస్త్యుడు సృషించాడు. చెట్టు నుంచి మృదు ఫలాలు రెండు కింద పడ్డాయి. ఆ రాత్రికి వాటినే భుజించాడు. ఇంతలో పెద్ద కాంతి అదృశమైంది. కనుక ఇది లోయగా కాలక్రమంలో లోవగా రూపాంతరం చెందింది. ఉదయాన్నే అగస్త్యుడు ఆదిశక్తిని పూజించి ప్రార్థించాడు. తల్లి నిరంతర వేదాపరులు, రోగపీడితులు, మృత్యుభయ కంపితులైన మానవులకు సకల సంపదలు కల్పించి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించే అమ్మగా ఈ అటవీ ప్రాంతంలోనే పీఠం వేసుకొని వుండాలని అమ్మను కోరాడని తెలిపారు. శ్రీతలుపులమ్మ తల్లి లోవలో పూజారులు బహుతులు స్వీకరించకపోవడం కొసమెరుపైతే భక్తుల అభీష్టం మేరకు మంచినీరు, క్యూలెన్, తదితర సౌకర్యాలను ఆలయ ఈవో, సూపరింటెండెంట్ సిబ్బంది సమిష్టి కృషితో అందజేస్తున్నందుకు భక్తులు హర్షం వ్యక్తం చేశారు.












# సౌర వ్యవస్థలో నూతన గ్రహం



**లాస్ఏంజిల్స్ :** ఇప్పటి వరకు మనకు తెలిసిన దాని ప్రకారం సూర్యుడు చుట్టూ ఎనిమిది గ్రహాలు మాత్రమే తిరుగుతున్నాడు. కాని కొత్తగా ఇంకో గ్రహం కూడా సూర్యుని చుట్టూ తిరిగే అవకాశముందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అప్పుడు సూర్యుని చుట్టూ తిరిగేవి నవ గ్రహాలు అవుతాయి. సౌర వ్యవస్థలో చేరనున్న ఈ తొమ్మిదో గ్రహం ద్రవ్య రాశి, భూమి ద్రవ్య రాశి కన్నా పదింతలు ఎక్కువ అని, ఇది సూర్యుని చుట్టూ ఒకసారి తిరగడానికి 20 వేల సంవత్సరాలు పడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. నూతన గ్రహం సూర్యుడు నుంచి నెప్ట్యూన్ ఉన్న దూరం కన్నా సుమారు 20 రెట్ల దూరంలో ఉంది. అమెరికాలోని కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన పరిశోధకులు కాన్‌స్టాంటిన్ బాటిజిన్, మైక్ బ్రైన్ మేథమెటికల్ మోడలింగ్, కంప్యూటర్ స్టిములేషన్స్ ద్వారా ఈ కొత్త గ్రహం ఉన్నట్లు కనుగొన్నారు. దీనిపై బ్రౌన్ స్పందిస్తూ ప్రాచీన కాలం నుంచి రెండు నిజమైన గ్రహాలను మాత్రమే కనుగొన్నారని, ఇది మూడవ గ్రహమని వ్యాఖ్యానించారు. కొత్తగా సౌర వ్యవస్థలో చేరనున్న 9వ గ్రహ ద్రవ్య రాశి ప్లూటో ద్రవ్య రాశికన్నా ఐదువేల రెట్లు ఎక్కువ అని తెలిపారు. ఒక గ్రహంగా పరిగణించడానికి సరిపడా ద్రవ్య రాశి ఉంది కనుక ఇది నిజమైన గ్రహమేనని వారు భావిస్తున్నారు. ఈ కొత్త గ్రహం తన చుట్టుపక్కల పరిసరాలపై గురుత్వాకర్షణ బలాన్ని కలిగి ఉందని వివరించారు. నెప్ట్యూన్‌కు అవతల కూపర్ బెల్టుగా పిలుస్తున్న చోట ఉన్న మంచు వస్తువులు, శిథిలాల క్షేత్రానికి సంబంధించి ఇప్పటి వరకు అంతుబట్టని ఎన్నో అంశాలను అవగాహన చేసుకోవడానికి ఈ తొమ్మిదో గ్రహం తోడ్పడుతుందని పరిశోధకులు పేర్కొంటున్నారు.

**కనువిందు చేస్తున్న పంచ గ్రహ కూటమి**

కాగా బుధుడు, శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని అనే ఐదు గ్రహాల కూటమి మనకు ఆకాశంలో కనువిందు చేస్తున్నది. ఇది ఒక అద్భుతమైన ఆవిష్కరణ. దీనిని మనం ఎటువంటి పరికరాలు లేకుండా నేరుగా చూడవచ్చునని శాస్త్రవేత్తలు చెప్పారు. ఈ అద్భుత దృశ్యం ఫిబ్రవరి 20 వరకు మనకు ఆకాశంలో కనిపిస్తుంది. సూర్యోదయానికి 45 నిముషాల ముందు ఎటువంటి ప్రత్యేక పరికరాలు లేకుండా దీనిని వీక్షించే అవకాశమున్నది. గడిచిన దశాబ్ద కాలంలో ఇటువంటి అద్భుత దృశ్యం ఆవిష్కృతం కావడం ఇదే తొలిసారి అని వారు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 13-19 తేదీలలో కూడా ఈ దృశ్యం ఆవిష్కృతమవుతుంది.









# ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



స్వామి వారిని దర్శించుకుంటున్న దేవాదాయశాఖ ఎసి సత్యన్నారాయణ



స్వామి వారిని దర్శించుకుంటున్న అంభికారాజా దంపతులు

**రాజధాని ప్రతినిధి,-ఏలూరు :** స్థానిక ఆర్‌ఆర్‌పేటలోని శ్రీవెంకటేశ్వర స్వామి వారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు ముగిశాయి. డిసెంబర్ 27 నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు జనవరి 20 వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏలూరు ఎంపి మాగంటి బాబు, ఎంఎల్ఎ బడేటి బుజ్జి,నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబులు ప్రారంభించారు. శ్రీవారి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు దేవాదాయశాఖ సహాయ కమీషనర్ వేములపూడి సత్యన్నారాయణ స్వీయ పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణాదికారి బి.హెచ్.వి.ఎస్.ఎన్.కిషోర్ కుమార్ పర్యవేక్షణలో సిబ్బంది ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుకకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. ఉత్సవాల్లో 70కి పైగా సాంస్కృతిక,ఆధ్యాత్మిక, భక్తి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ప్రదర్శించిన కార్యక్రమాలు భక్తులను అలరించాయి. బ్రహ్మోత్సవాల్లో చివరి కార్యక్రమంగా శనివారం ఆలయ ప్రాంగణంలో మహాన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.సుమారు 5వేలకు పైగా భక్తులు అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని దేవాదాయశాఖ సహాయ కమీషనర్ వేములపూడి సత్యన్నారాయణ, అంభికా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అంభికా రాజా దంపతులు,32వ డివిజన్ కార్పోరేటర్ మాగంటి వాణి ప్రభాకర్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్‌టియుకెలో పెట్రోటెక్ స్టూడెంట్ ఛాప్టర్ ప్రారంభం






సెనెట్ లో ప్రసంగిస్తున్న పెట్రోటెక్ సొసైటీ కార్యదర్శి జతిందర్ పీటర్స్, సమావేశానికి హాజరైన ప్రతినిదులు, వర్శిటీ విద్యార్ధినీ విద్యార్థులు

**రాజధాని ప్రతినిధి, కాకినాడ :** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో జనవరి 23న పెట్రోలియం ఇంజనీరింగ్ మరియు పెట్రోకెమికల్ ఇంజనీరింగ్ (పిఇ&పిసిఇ) విభాగం ఆధ్వర్యంలో సెనేట్‌లో జెఎన్‌టియుకె పెట్రోటెక్ స్టూడెంట్ ఛాప్టంను న్యూఢిల్లీ పెట్రోటెక్ సొసైటీ సెక్రటరీ శ్రీమతి జతిందర్ పీటర్స్ పెట్రోటెక్ పతాకాన్ని ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.బి.ప్రభాకరరావుకు అందజేసి 11వ పెట్రోటెక్ ఛాప్టర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీ పెట్రోటెక్ సొసైటీ సెక్రటరీ శ్రీమతి జతిందర్ పీటర్స్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి .పిఇపిసిఇ విభాగాధిపతి ప్రొ.ఎల్. వినోద్ బాబు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఫండమెంటల్స్ ఆఫ్ డౌన్‌స్ట్రీమ్ ప్రాసెస్ టెక్నాలజీస్ అను అంశంపై రెండు రోజుల పాటు చర్చాగోష్టి మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి జతిందర్ పీటర్స్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విజయం సాధించుటకు నిరంతర కృషి అవసరమని, ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. పెట్రోలియం విభాగంలో నూతన సాంకేతిక అంశాలపై పట్టు సాధించాలని, ఇది కేవలం చర్చాగోష్టులు, సదస్సులలో పాల్గొని, విద్యార్థులు నిపుణులు అందించే సలహాలు, సూచనల ద్వారా సాధించవచ్చునన్నారు. జిజ్ఞాశ, నూతన ఆవిష్కరణలు, సృజనాత్మకత, సమిష్టి కృషి చేయగలిగినట్లయితే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ముఖ్యంగా విద్యార్థినులకు చమురు, శుద్ధి కర్మాగారాలలో పలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, కానీ యువకులు మాత్రమే ప్రవేశించే ఈ విభాగంలో ప్రస్తుతం యువతులు కూడా వారికి ధీటుగా పోటీనివ్వగలుగుతున్నారని, ఇది ఒక విప్లవాత్మకమైన ఆహ్వానింపదగ్గ మార్పు అని పేర్కొన్నారు. .ఈ కార్యక్రమంలోఇన్‌ఛార్జి ఉపకులపతి మరియు రెక్టార్ ప్రొ.బి.ప్రభాకరరావు, రిజిస్ట్రార్ ప్రొ.జివిఆర్. ప్రసాదరాజు, యుసిఇకె ప్రిన్సిపాల్ డా.వి.రామచంద్రరాజు డిఏపి ప్రొ.కె.పద్మరాజు, పెట్రోటెక్ ప్రతినిధి శ్రీమతి సుమన్ గుప్తా, పెట్రోకెమికల్ శాస్త్రవేత్తలు, సీనియర్ ప్రొఫెసర్ డా.కె.సత్యప్రసాద్, వర్శిటీ పిఆర్ఓ,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor-in-Chief: Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, APTEL 14598 / 2015.